

మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి


# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

సోమవారం | 29 జనవరి 2024 | పేజీలు 8


## గృహ నిర్మాణంలో ఏపీ దే ...అగ్రస్థానం



ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**బాబు లాగా మామకు వెన్నుపోటు పొడవలేదు**

**చంద్రబాబుపై మంత్రి పెద్దిరెడ్డి ఆగ్రహం**

**పుంగనూరు, మేజర్‌న్యూస్**

భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ చేపట్టని విధంగా గృహ నిర్మాణాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చేపట్టి ప్రథమ స్థానంలో నిలిచి చరిత్ర సృష్టించినామని ఇదే విధంగా రాష్ట్రంలో చిత్తూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ, గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఆదివారం పుంగనూరు పట్టణంలో పేదల ఇండ్ల స్థలాలను చిత్తూరు ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పారదర్శక పాలనను అందిస్తున్నారని కొనియాడారు. కుల మతాల కతీతంగా పేదరికమే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. రాష్ట్రంలో 31 లక్షల మందికి ఇండ్ల పట్టాల ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో 22 లక్షల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 16 లక్షల ఇండ్లు పూర్తికాబోతున్నాయని తెలిపారు.

మిగతా 2లో

## ఏపీకి అన్యాయం చేసిన మోడీ..కేడి

**- షర్మిల నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: చింతా మోహన్**

**- పెద్దిరెడ్డి, రోజా, నారాయణస్వామి వైయస్సార్ ద్రోహులు: రాకేష్ రెడ్డి**

### ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన మోడీ కేడిగా అభివృద్ధి ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని రామ తులసి కళ్యాణ మండపంలో దామోదరం సంజీవయ్య ప్రాంగణం పేరుతో చిత్తూరు, తిరుపతి జిల్లాల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన వైఎస్ షర్మిల రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహాన్ని చేసి, ఇప్పటికీ తన పెత్తనాన్ని కొనసాగిస్తుందని అన్నారు.

మిగతా 2




## వైసీపీ బిసి సంక్షేమంపై

## చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలే..



మిగతా 2

కార్యక్రమంలో పాల్గొన్న పులపర్తి నాని

**50 కార్పొరేషన్లు పెట్టి కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వలేదు..**

**బిసిల అభ్యున్నతికి 33శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదే.. పులివర్తి నాని**

**రామచంద్రపురం మేజర్ న్యూస్**

వెనుకబడిన వర్గాలకు వెన్నెముక తెలుగుదేశంపార్టీ అని, వారికి అన్నివిధాలా న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీనే నని అన్నారు. మొట్టమొదట భారతదేశ చరిత్రలో 25 కేంద్రాలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు



## తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీ షా

**స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా వెంకటరమణారెడ్డి బదిలీ**

వివరాలు 2లో...

## ఉపాధా హామీ పథకం ద్వారా ప్రతి నిరుపేదకు లబ్ధి



02

## రంకె లేసిన కోడె గిత్తలు

**దుమ్ము లేపి దమ్ము చూపిన యువకులు**

**ఎద్దులు దూకుడుకు బెంబేలెత్తిన యువకులు**

**జనసముద్రంగా మారిన ఉప్పిలివంక గ్రామం,,**

**ఉప్పిలివంక గ్రామంలో అంబరాన్ని అంటిన జల్లి కట్టు,,**

**రామచంద్రాపురం,మేజర్ న్యూస్**

రంకెలేసిన కోడెగిత్తల కొమ్ములొంచాలంటే.. కోడెగిత్తంత పౌరుషం ఉండే కుర్రాళ్ళకే అది సాధ్యం. సంక్రాంతి వచ్చిందంటే ఊర్లలో కుర్రాళ్ళ జోరు చూడాల్సిందే.

మిగతా 2



## సీఎం జగన్ తోనే..

## సంక్షేమం.. అభివృద్ధి సాధ్యం

**మేలు జరిగిందని భావిస్తేనే ఓటు వేయండి**

**- తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడి**

**- 'వై ఏపీ నీడ్స్ జగన్ ' కార్యక్రమానికి విశేష స్పందన**




వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్**

'ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమానికి పాకాల మండలంలో ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. సీఎం జగన్ తోనే.. సంక్షేమం.. అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ ప్రభుత్వంలో మేలు జరిగిందని, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బాధ్యతగా పనిచేశారని భావిస్తేనే ఓటు వేయండి అని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.

మిగతా 02

# భారతదేశంలో గృహ నిర్మాణంలో మనదే చరిత్ర

**మొదటిపేజీతరువాయి....**

నియోజకవర్గంలో 16 వేల ఇండ్లు మంజూరూ చేయగా పదివేల ఇండ్లు పూర్తి కాబడిందన్నారు. పట్టణంలో నాలుగు జగనన్న కాలనీలు ఏర్పాటు చేసి 1186 మందికి ఇండ్ల పట్టాలు ఇచ్చామన్నారు. ప్రస్తుతం 426 మందికి పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాలలో జరిగిన గృహ నిర్మాణాలు దేశంలోనే ఎక్కడ జరగలేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో కుప్పంలో కూడా ఇండ్లు నిర్మించలేదన్నారు. జన్మభూమి కమిటీల పేరుతో పేద ప్రజలకు మాయమాటలు చెప్పి మోసగించిన ఘనత చంద్రబాబు అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా అమలు చేసి ఓట్లు అడుగుతున్నట్లు మంత్రి తెలిపారు. హంద్రీనీవా కాలువలో నీటిని విడుదల చేసి ఆ ప్రాంత వాసులను ఆదుకోవడం జరిగిందన్నారు. 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు కుప్పం అభివృద్ధిని పట్టించుకోవడం లేదన్నారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో చంద్రబాబు మాయమాటలు చెప్పడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలందరూ గత ప్రభుత్వానికి, వైఎస్ఆర్సిపి ప్రభుత్వాం పనితీరును అభివృద్ధి సంక్షేమంపై పరిశీలన చేసుకోవాలన్నారు. పొరపాటున చంద్రబాబు మాయమాటలు విని అతనికి ఓట్లు వేస్తే మన కాళ్ళను మనమే నరుక్కోవడమే కాకుండా అభివృద్ధికి విగాదం కలిగించిన వారమవుతామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరు గమనించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మనోజ్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పికెఎం తుడా చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్, మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, బోయకొండ ఆలయ చైర్మన్ నాగ రాజ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ అమర్నాథరెడ్డి నియోజకవర్గ పరిశీలకు జింక వెంకట చలపతి తదితరులు పాల్గొన్నారు.

## రంకె లేసిన కోట్ల గిత్తలు

**రామచంద్రాపురం,మేజర్ న్యూస్ :** రంకులేసిన కోడిగిత్తల కొమ్ములొంచాలంటే.. కోడిగిత్తంత పౌరుషం ఉండే కుర్రాళ్ళకే అది సాధ్యం. సంక్రాంతి వచ్చిందంటే ఊర్లలో కుర్రాళ్ళు జోరు చూడాల్సిందే. ఉప్పిలివంక గ్రామంలో జల్లికట్టు సంబరాలను వైభవంగా నిర్వహించారు. పశువుల కాపర్లు ముందుగా తమ తమ పశువులను,కోడె గిత్తలను దొడ్లలో ఉంచి కొమ్ములకు అందంగా రంగులు వేశారు. చెక్కలతో పట్టీలను తయారు చేయించి రంగు పేపర్లతో తమ అభిమాన పార్టీ నాయకుల ఫోటోలతో జండాలతో ప్రభలు తయారు చేశారు. చురుకు గా పరిగెత్తగలిగే పశువుల కొమ్ములకు చక్కపట్టిలను గట్టిగా ముడివేశారు. కోడెగిత్తలకు నూతన వస్త్రాలు పెద్దపెద్ద చెక్క పలకలు ప్రభలతో అలంకరించి దొడ్లో పూజలు చేశారు. నడి వీధిలో ఒకచోట నీళ్లు పోసి అల్లిని నిర్ణయించారు. పశువులను ఒడిసిపట్టి పలకలను చేజిక్కించుకోవడానికి పలు మండలాల నుంచి వేలాదిమంది యువత తరలివచ్చారు గ్రామ పెద్దలు అల్లివద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఒక్కొక్క గడ్డి నుంచి పశువులను వదులుకుంటూ యువకులు ముందు దారి చూపుతూ పరిగెత్తుతూ ఉంటే పశువుల వెనుక వైపు నుంచి డబ్బులతో బెదిరిస్తూ పశువులను బెదిరించారు వేగంగా దూసుకు వస్తున్న పశువులను ఒడిసి పట్టుకోవడానికి యువత కసి కసిగా ముందుకురికారు ఈ ప్రయత్నంలో కొంతమంది పశువుల వరవడికి తట్టుకోలేక కిందపడి గాయాల పాలయ్యారు. కొందరు సాహసించి పశువులను ఒడిసి పట్టుకొని వాటితో పాటు కొంత దూరం పరిగెత్తి నిలువరించి చక్కపట్టిలను చేజిక్కించుకొని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కేరింతలు కొట్టారు. గాయాల పాలైన వారికి గ్రామంలో ప్రథమ చికిత్స అందించారు. చురుకుగా పరిగెత్త కలిగిన కోడెగిత్తలకు విలువైన నగదు బహుమతులు కూడా ప్రకటించారు. కొన్ని కోడె గిత్తలను వదిలిపెట్టిన వాటి మీద చేయి వేయడానికి యువకులు భయపడి వెనుకడుగు వేయడం గమనార్హం. మొత్తం మీద జల్లికట్టు సంబరాలను తిలకించడానికి వేలాదిమంది ఉప్పిలివంక గ్రామానికి తరలిరావడం భవనాలపై చెట్ల పైన కూర్చొని సంబరాలను తిలకిస్తూ ఆస్వాదించడం చెప్పుకోదగ్గ విషయం.

**వైసీపీ బిసి సంక్షేమంపై**

## చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలే..

రామచంద్రపురం మేజర్ న్యూస్...తిరుపతి జిల్లా, చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ స్పీడ్ పెంచింది. ఆదివారం రామచంద్రాపురంలో బిసి'ల బహిరంగ సభ ను చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ఇన్చార్జి దేవర మనోహర్, మాజీ తుడా ఛైర్మన్ నరసింహ యాదవ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు వెన్నెముక తెలుగుదేశంపార్టీ అని, వారికి అన్నివిధాలా న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీనే నని అన్నారు. మొట్టమొదట భారతదేశ చరిత్రలో 25 కేంద్రాలలో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు. ఆ తరువాత 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీకే చెందుతుందన్నారు. 33శాతం నుండి 25శాతానికి తగ్గించిన నీచచరిత్ర వైసీపీ ప్రభుత్వానిదని అన్నారు. వెనుకబడినవర్గాలకు సమాజంలో గుర్తింపు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని పులివర్తి నాని అన్నారు. వెనుకబడిన వర్గాలు ఆర్థికంగా ఎదగాలనేదే తెలుగుదేశం లక్ష్యమని స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆదరణ పథకం, బీసీ సబ్ప్లాన్ తీసుకు వచ్చింది తెలుగుదేశం పార్టీ నేనని చెప్పారు. వైసీపీ బిసి సంక్షేమంపై చెప్పేవన్నీ అబద్ధాలు, చేసేవన్నీ మోసాలని మండిపడ్డారు. 50 కార్పొరేషన్లు పెట్టి ఆ కార్యాలయాల్లో కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. బిసి'ల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని మరోసారి ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీలోకి జోరుగా వలసలు ... గంగిరెడ్డిపల్లి గ్రామం బిసి సామాజిక వర్గానికి చెందిన 16 వైసీపీ సానుభూతిపరుల కుటుంబాలు పులివర్తి నాని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయన పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. క్రమశిక్షణ, విధానపరమైన సిద్ధాంతాలు, సమస్యల పై పులివర్తి నాని పోరాట పటిమ మిమ్మల్ని పార్టీ వైపు మొగ్గు చూపేలే చేశాయని గంగిరెడ్డిపల్లి, నేన్నూరు వైసీపీ సానుభూతిపరులు చెప్పారు. భారీ మెజారిటీతో ఆయన గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో వైస్ సర్పంచ్ రోజా భర్త వాసు, వరదముని, సుబ్రమణ్యం, శ్రీనివాసులు యాదవ్, నవీన్ యాదవ్ , నిమ్మనపల్లి హరీష్, సింగ్ హరీష్ ప్రసాద, బాలయ్య, నాగూర్, హేమంత్, అశోక్హరి, రవీంద్రబాబు, బాలకృష్ణ, లీలాకృష్ణ తదితరులు ఉన్నారు

# ఏపీకి అన్యాయం చేసిన మోడీ..కేడి: షర్మిల రెడ్డి

**మొదటిపేజీతరువాయి....**

తమ సొంత స్వలాభాల కోసం ఏపీ ప్రజల భవిష్యత్తును తాకట్టు పెట్టారు చంద్రబాబు, జగన్ ను ఒకప్పుడు వైసీపీ నీ నా బుజాల వేసుకొని పాదయాత్ర చేశా అధికారంలోకి తీసుకొచ్చానన్నారు. అధికారం కోసం అండగా నిలబడి అధికారంలోకి తెచ్చానని స్పష్టం చేశారు. అయోధ్య రామమందిరం ప్రారంభంతో దేశంలో భక్తి చాటుతున్న మోడీ తిరుపతి దేవస్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా ఇస్తామని ఇచ్చిన మాటను తప్పి కేడి అయ్యారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు కోసం వైఎస్ షర్మిల రెడ్డి అనే నేను పోరాడడానికి సిద్ధంగా ఉన్నానని, అందుకే ప్రజల్లోకి వచ్చానన్నారు. ప్రత్యేక హొదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చి ఉంటే వేల సంఖ్యలో పరిశ్రమలు నెలకొల్పే అవకాశం ఉండేదని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉండేదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాలక ప్రతిపక్షాలు మోడీకి బానిసలుగా మారిపోయారని, ఏమి చేశాడని మోడీకి చంద్రబాబు, జగన్ బానిసలుగా మారిపోయారో ప్రజలకు చెప్పాలన్నారు. వైసీపీకి ఓటు వేసిన, పొత్తులతో వస్తున్న టిడిపి జనసేన పార్టీలకు ఓటు వేసిన బిజెపికి ఓటు వేసినట్టేనని, ఏపీకి జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రాయలసీమ ప్రాంతంలో కరువును జయించడానికి నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టును తీసుకొచ్చి రూ.4500 కోట్లు వెచ్చించి 90 శాతం పనులు పూర్తి చేశారని, కానీ నూతనంగా ఏర్పడిన రాష్ట్రంలో అధికారం చేపట్టిన చంద్రబాబు గాని, ప్రస్తుతం అధికారంలో ఉన్న వైసిపి పార్టీ గాని 10 శాతం పనులు కూడా పూర్తి చేయలేదన్నారు. ఏపీలో ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కూడా గెలవలేని భారతీయ జనతా పార్టీ రాష్ట్రంపై అజమాయేసి చలాయిస్తోందని, ఇందుకు కారణం బానిసలుగా మారిన టిడిపి, వైసిపినే అన్నారు. నూతనంగా ఏర్పడిన ఏపీకి అమరావతి రాజధాని అని కంప్యూటర్ స్క్రీన్ పై రాజధాని చూపిన వ్యక్తి ఒకరైతే, ఒకటి కాదు మూడు రాజధానులు కావాలని చెప్పి నేడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు, జగన్ పై విమర్శించారు. దీంతో ఏపీకి రాజధాని లేకుండా పోయిందని, రైల్వే జోన్, మెట్రో రైలు ప్రాజెక్టు లేని రాష్ట్రంగా నిలిచిందన్నారు. ఏపీకి జరుగుతున్న అన్యాయంపై ఈ విషయాలను ప్రతి కార్యకర్త ఒక సైన్యంలో మారి ప్రతి ఇంటికి చేరవేసి ప్రజలను అప్రమత్తం చేయాలని, రాష్ట్ర ప్రగతి కోసం ముందుండి పోరాడుతానని షర్మిల హామీ ఇచ్చారు. మాజీ ఎంపీ చింతా మోహన్



మాట్లాడుతూ షర్మిలమ్మకు ఉన్న సమయస్ఫూర్తి వైయస్ రాజశేఖర్ రెడ్డికి కూడా లేదని, ఏపీకి కాబోయే ముఖ్యమంత్రి షర్మిలే అన్నారు. జగన్ దళితులకు అన్యాయం చేసి దళిత ద్రోహిగా మిగిలిపోయాడు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో షర్మిల నాయకత్వంలో రాహుల్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఏపీలో 130 అసెంబ్లీ స్థానాలు, 20 పార్లమెంటు స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ హాయంలో రాజకీయంగా ఖ్యాతి పొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, రోజా నేడు వైఎస్ఆర్ వ్యతిరేకులుగా మారిపోయి జగన్ చేస్తున్న దుర్మార్గ పాలనకు వంత పాడుతున్నరన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలంటే వైఎస్ షర్మిలతో సాధ్యమన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల గుండెల్లో నిలిచేలా ప్రజాస్వామ్య, సంక్షేమ పాలన అందించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందని, ఆయన పాలనను తిరిగి రాష్ట్రంలో తీసుకురాగల సత్తా ఆ మహానేత ముద్దుబిడ్డ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కే సాధ్యమవుతుందని పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడి శీలం, మాజీ కేంద్ర మంత్రులు చింతామోహన్, పల్లం రాజు, రఘువీరా రెడ్డి, కొప్పుల రాజు, ఎఐసిసి శాశ్వత సభ్యులు గిడుగు రుద్రరాజు, రాంభూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్ చిత్తూరు శివశంకర్, పిసిసి సభ్యురాలు విక్టోరియమ్మా, నాయకులు రాజు, ప్రతిభ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ తోనే..సంక్షేమం.. అభివృద్ధి సాధ్యం

నేను చంద్రగిరి నియోజకవర్గానికి చెందిన స్థానికుడను.. ఇక్కడే పుట్టి.. ఇక్కడే పెరిగాను.. అందుబాటులో ఉంటా.. పిలిస్తే పలుకుతా నన్నారు. 2024 ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం మండలంలో పంటపల్లి, సామిరెడ్డి పల్లి, చెన్నుగారి పల్లి, ఉప్పరపల్లి పంచాయతీలలో 'ఆంధ్రప్రదేశ్ కు జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి పార్టీ శ్రేణులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. బాణసంచా పేలుళ్లు, పూలవర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. ముందుగా పార్టీ జెండాల ఆవిష్కరణతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. అన ంతరం ఆయా పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి, పంపిణీ చేసిన సంక్షేమ నిధుల వివరాలతో కూడిన బోర్డులను ఆవిష్కరించారు. ప్రజలకు ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. పంటపల్లిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రంతో కూడిన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాన్ని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నాణ్యమైన విద్య, వైద్యం, 1వ తేదీ నాటికే పింఛన్, రైతులకు భరోసా వంటివన్నీ మళ్లీ కొనసాగాలంటే సీఎం జగనన్న ప్రభుత్వం రావాల్సిందేనన్నారు. జగన్ పాలనలో పిల్లల మెరుగైన చదువులకు.. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి.. అమ్మ ఒడితో నిర్విఘ్నంగా చదువుల కొనసాగింపునకు చర్యలు చేపట్టారని వివరించారు. విద్యా దీవెన, వసతి దీవెన లతో ఉన్నత విద్య కొనసాగించేలా కృషి చేశారన్నారు. రూ.3 వేల వరకు పెన్షన్ పెంపుతో వృద్దులకు, వికలాంగులకు, వితంతు వులకు భరోసా కల్పించారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాలతో రైతులకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ.. ప్రభుత్వ పథకాలను వారి పేరుతోనే అమలు చేస్తున్నారన్నారు. చెప్పిన మాట మీద నిలబడేది ఎవరు.. నిలబడని వారు ఎవరు గుర్తించి.. మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. చేసిన అభివృద్ధిని నమ్ముకొనే ప్రజల ముందుకు వెళుతున్నాం.. ప్రజలను మభ్యపెట్టడం.. ఎన్నికల ముందు వచ్చి హడావిడి చేయడం మాకు తెలియదన్నారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఎమ్మె ల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా ప్రజలకు సాయం అందించారని గుర్తు చేశారు. సరికొత్త జీవితానికి నాంది పలికే కొత్త దంపతులకు రూ.30 వేలు విలువ చేసే పెళ్లి కానుక నుంచి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు ఇంటింటికి అవసరమైన మెడిసిన్ లు, పండ్లు, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందించిన పరిస్థితులను విశదీకరించారు. ప్రజలను కు టుంబ సభ్యులుగా భావించి పండుగల సమయంలో ప్రతి ఇంటికి కానుకలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పల్లె ప్రగతి పథంలో పయనించేలా అభివృద్ధి చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా జరగనంత విధంగా చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేశామన్నారు. నా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ మీకు అందుబాటులో ఉంటానన్నారు. సేవ చేసే అవకాశం ఇవ్వాలని మోహిత్ రెడ్డి ప్రజలను కోరారు. ఎంపీపీ లోకనాద్, మండల కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, డివి జ న్ అధ్యక్షులు నంగా కపిల్ రెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం రెడ్డి, భాస్కర్ నాయుడు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరలు పాల్గొన్నారు.

### తిరుపతి జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీ షా

తిరుపతి, మేజర్న్యూస్:తిరుపతి జిల్లా నూతన కలెక్టర్గా లక్ష్మీ షా ను రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం నియమించారు. ఈయన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా పనిచేస్తూ తిరుపతి జిల్లాకు కలెక్టర్గా రానున్నారు. ప్రస్తుతం కలెక్టర్గా ఉన్న వెంకటర మ ణారెడ్డిని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా నిర్మిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి జిల్లాగా ఆవిష్కరించబడిన తర్వాత మొదటి జిల్లా కలెక్టర్గా వెంకటరమణారెడ్డి నియమితులయ్యారు. ఈయన ఏడాదిన్నర పాటు జిల్లా కలెక్టర్గా పని చేశారు. అలాగే తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ డి హరితను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. హరితను ఏపీ యు ఎఫ్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్గా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐఏఎస్ అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం అందరికీ తెలిసిందే.

### టిడిపి నేత పిఎస్ మనోహర్ నాయుడు హఠాత్ మరణం

జీడీ నెల్లూరు, మేజర్న్యూస్:రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రైతు ప్రధాన కార్యదర్శి పిఎస్ మనోహర్ నాయుడు ఆదివారం సాయంత్రం హఠాత్ మరణం చెందారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్నప్పటికీ చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో ఆందోళన కార్యక్రమంలో సైతం పాల్గొని కార్యకర్తలను ఉత్సాహప రిచారు. గంగాధర నెల్లూరు నియోజక వర్గంలో టిడిపిలో తిరుగులేని నేతగా ఎదిగి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి శిష్యుడుగా మెలిగారు. కాగా సోమవారం గంగాధర్ నెల్లూరు మండలం పాచికు ంటలో అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## జిల్లా వైసీపీ యూత్ కార్యదర్శిగా జ్ఞానేంద్ర రెడ్డి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా వైసీపీ యూత్ కార్యదర్శిగా మాంబేడు పంచాయతీ ఆర్ కే యంపురం గ్రామానికి చెందిన జ్ఞానేంద్ర రెడ్డి నియమితులయ్యారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు పదవిని కేటాయించిన ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేయనున్నట్లు పే ర్కొన్నారు.

## గోపినాథ్ పెద్దకర్మకు నివాళ్ళు అర్పించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండలం, నాగిరెడ్డిపల్లె గ్రామానికిచెందిన మాజీ ఎంపీటీసి గొల్లపల్లి గోపినాథ్ పెద్దకర్మలకు పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, స్థానిక టిడిపి నాయకులతో కలిసి నివాలర్పించారు. ముందుగా పూతలపట్టుకు చేరుకున్న డాక్టర్ కలికిరి మురళిమోహన్ కు నాగిరెడ్డిపల్లె గ్రామస్తులు స్వాగతం పలికారు. భారీ ర్యాలీగా పూతలపట్టు నుండి నాగిరెడ్డిపల్లె గ్రామంలోని గొల్లపల్లి గోపినాథ్ నివాసంకు చేరుకున్న డాక్టర్ కలికిరి మురళిమోహన్ గోపినాథ్ చిత్రపటంకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. గోపినాద్ మృతి పూతలపట్టు మండల తెలుగుదేశం పార్టీకి తీరని లోటని, ఆయన చేసిన సేవలు మరువలేనివని, ఆయన ఆశయాలను మనందరం కొనసాగించాలని, గోపినాథ్ కుటుంబంకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని డాక్టర్ కలికిరి మురళిమోహన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్, టి.ఎన్.టి.యూ.సీ రాష్ట్ర కార్యదర్శియు ఓవరాజుల నాయుడు, పూతలపట్టు మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, మాజీ మండల అధ్యక్షుడు చంద్రమౌళి మరియు స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గో న్నారు.



నివాళులు అర్పిస్తున్న టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీ మోహన్

తవణంపల్లె మండలంలో

# అట్టహాసంగా జయహెూ బీసీ కార్యక్రమం



మాట్లాడుతున్న కలికిరి మురళిమోహన్

**బీసీల ఓట్లతో గెలిచి బీసీలనే మోసం చేసిన ఘనుడు జగన్**

**అమ్మ, చెల్లికే జగన్ పై నమ్మకం లేనప్పుడు**

**మనం ఎందుకు జగన్‌ను నమ్మాలి**

**పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్**

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం క్రాస్ వద్ద గల సిడిఎం కళ్యాణ మండపంలో తవణంపల్లె మండల అధ్యక్షుడు డిలీప్ అధ్యక్షతన తెలుగుదేశం, జనసేన పార్టీ సంయుక్తంగా నిర్వహించిన జయహెూ బీసీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. తవణంపల్లె మండలం జయహెూ బీసీ కార్యక్రమంకు హాజరైన పూతల పట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ కు ఘన స్వాగతం లభించింది. జయహెూ బీసీ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ కలికిరి మురళిమోహన్ కు బీసీ సోదరులు సాదరంగా ఆహ్వానించి పట్టు వస్త్రంతో సత్కరించి, పూల హారాలు తో ఘనంగా సత్కరించారు. అనంతరం మండల నాయకులతో కలిసి డాక్టర్ కలికిరి మురళిమోహన్ జ్యోతిరావుపూలే, ఎనీఆర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ఈ జయహెూ బీసీ కార్యక్రమంలో డాక్టర్ కలికిరి మురళిమోహన్ సమక్షంలో ఈడిగ గౌడ సంఘం తవణంపల్లె మండల అధ్యక్షులు గుణ శేఖర్ గౌడ్, షికారికి కాలనీ కి చెందిన 30 షికారి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి డాక్టర్ కలికిరి మురళి మోహన్ గౌర వంగా టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టిలోకి ఆహ్వానించారు. అనంతరం జయహెూ బీసీ కార్యక్రమంలో బీసీలను ఉద్దేశించి ప్రశంగించారు. బీసీల ఓట్లతో అధికారం ఎక్కి బీసీలపై కుట్ర పొందిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, బీసీల్లో అనేక ఉపకులాలు చేతి వృ త్తులపై ఆధారపడి జీవిస్తుంటే వారికి బ్ర తుకు తెరువు లేకుండా వారి చేతుల వృ త్తులను కూడా కార్పోరేట్ సంస్థలకు అ మ్మి సొమ్ము చేసుకుంటున్న దౌర్భాగ్యుడు జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. జగన్ తల్లి గానీ, చెల్లి గానీ జగన్ పై న మ్మకం లేక ఇంటి నుండి బయటకు వె ళ్ళారని, అలాంటి సమయంలో మనం ఎందుకు జగన్ ను నమ్మాలని బీసీలు అందరూ గ్రామాల్లో చర్చించుకోవా ల న్నారు. ప్రశ్నించిన బీసీలపై అక్రమ కే సులు, దాడులు చేసి వారిని భయాం దోళన గురి చేస్తున్నారని, బీసీల పార్టీ అ య్యిన టిడిపికి బీసీలను దూరం చేసేం దుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశాంని, ఎన్నికల ముందు బీసీలను అనేక ఆ శలు చూపి అధికారం వచ్చిన తర్వాత వారిని మోసం చేశాడన్నారు. వైసీపి నాయకుల మాయ మాటలను నమ్మి ఓట్లు వేసిన బీసీలు నెత్తి నోరు కొట్టుకు ంటున్నారని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం పాటు పడే నాయకుడు ఒక్క చం ద్రబాబు నాయుడేనని, బీసీల అండ టిడిపి ఎప్పుడూ ఉంటుందని, టిడిపికి బీసీల ఆదరణ చూసి వైసీపి నాయకులు ఓ ర్చుకోలేక పోయారని, రాబోయే ఎన్నిక లలో బీసీల అండతో టిడిపి అధికాంం లోకి రావడం తధ్యంమని డాక్టర్ కలికిరి మురళి మోహన్ అన్నారు. తవణంపల్లె మండలంలో తెలుగుదేశం పార్టీ, జన సేన పార్టీల సంయుక్తంగా నిర్వహించిన జయహెూ బీసీ కార్యక్రమంకు హాజరైన టిడిపి, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, బీసీ నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి ము రళిమోహన్ ధన్యవాదాలు తెలియజేశారు.

## టిఎన్టియుసి అధ్యక్షుడికి సన్మానం



నాయుడుని సన్మానిస్తున్న తెలుగు తమ్ముళ్లు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షులు గాలి బాబు నాయుడుని ఆదివారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు బట్టే చాణిక్య ప్రతాప్, జీడి నెల్లూరు టిఎన్టియుసి ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య, టిడిపి నేత రజనీకాంత్‌లు పాల్గొన్నారు.

## చంద్రన్న కార్మిక బస్సు చైతన్య యాత్రలో పాల్గొన్న నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్

కార్వేటినగరం, మేజర్‌న్యూస్: కార్వేటి నగర్ మండలంలో రోజు టెక్కిలి నుండి కుప్పం వరకు చేపట్టిన చంద్రన్న కార్మిక బస్సు చైతన్య యాత్రలో కార్వేటి నగరం మండలం కూడలిలో బీడీ కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న గంగాధర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. వి.ఎం థామస్ మాట్లాడుతూ కార్మికులను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్మరిచ్చిందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో భవన కార్మికులకు, కార్మికులకు, బీడీ కార్మికులకు, ప్రత్యేక వస్తువులు నిధులు కేటాయించి జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వం నిధులన్నీ పూర్తిగా రద్దుచేసిందని, భవన కార్మికులు కూలి పనులు లేకుండా ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఏపీ అన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక విధానం పూర్తిగా ఉచితంగా ఇచ్చే వారిని, ప్రస్తుత ప్రభుత్వ డబ్బులు తీసుకొని ఇసుక సరఫరా చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రం నుంచి వచ్చిన బీసీ నాయకులు మండల బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బీసీ నాయకులను నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ థామస్ ఘనంగా సన్మానించారు.



చైతన్యయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే థామస్

# కార్మికులను తొలగించే నిబంధనలు రద్దు చేయాలి



మాట్లాడుతున్న వందవాసి నాగరాజు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** టీటీడీలో ఎఫ్ఎంఎస్, హెల్త్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులను తొలగించడానికి కొత్తగా పెట్టిన నిబంధనలు రద్దు చేయాలని కోరుతూ ఆదివారం టిటిడి పరిపాలన వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ పారిశుద్ధ్య పనుల నిర్వహణ కోసం ఎఫ్ఎంఎస్ విభాగంలోనూ హెల్త్ విభాగంలోనూ టెండర్లు ఆహ్వానించారు. టెండర్లలో 45 సంవత్సరాలలోపు ఉన్న కార్మికులను తీసుకోవాలని, 30% మహిళలను, 70% మగవారిని తీసుకోవాలని, సూపర్వైజర్లకు శానిటేషన్ సర్టిఫికెట్ ఉన్నవారిని విధుల్లోకి తీసుకోవాలని కొత్త నిబంధనలు పెట్టడం తప్పు పట్టారు. కార్మిక చట్టాలకు భిన్నంగా కార్మికులను తొలగించడానికి కొత్త నిబంధనలు ఎలా పెడతారు అని ప్రశ్నించారు. జీతాలు పెంచి మరొక పక్క కార్మికులను తొలగించడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. పనిచేస్తున్న కార్మికులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. టీటీడీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు టి.సుబ్రహ్మణ్యం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి కే వేణుగోపాల్ మాట్లాడుతూ జరిగబోయే పాలక మండలి సమావేశంలో కొత్త నిబంధన తొలగించడానికి నిర్ణయాలు చేయాలని, కార్మి కుల పొట్ట గొట్టే కొత్త టెండర్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త నిబంధనలు రద్దు చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పి బుజ్జి, ఆర్ లక్ష్మి, ఎండి శ్రీనివాసులు, ఆర్ మల్లికార్జున రావు, కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ నాయకులు త్యాగ, రఘు, బాలాజీ, ఏకాంబరం, సిద్దు, రాజ, నోమేష్, రామకృష్ణ, ప్రభాకర్, బాబురావు పాల్గొన్నారు.

వేడుకగా పలమనేరు

## పరిరక్షణ సమితి వార్షికోత్సవం



పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: ప్రముఖ సేవా సంస్థ గా పేరొందిన పలమనేరు పరిరక్షణ సమితి 7వ వార్షికోత్సవాన్ని ఆ సంఘం అధ్యక్షుడు కె.సబ్రమణ్యం పిళ్ళై అధ్యక్షతన పలమనేరు పట్టణంలో ఆదివారం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సంస్థ చేపట్టిన సేవా కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. పలమనేరు పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో కొంత సమయం, కొంత ఆదాయం సేవా కార్యక్రమాలకు కేటాయిస్తే జీవన సాఫల్యత లభిస్తుందని పేర్కొన్నారు. పలమనేరు పరిరక్షణ సమితి కార్యదర్శి నరసింహులు సంస్థ ద్వారా చేపట్టిన పలు సేవా కార్యక్ర మాలను సభ్యులకు వివరించారు. పలమనేరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్ కిషోర్ నాయక్, తహసీల్దార్ కుప్పుస్వామి, ఎంపీడీఓ విద్యాసాగర్, ఫారెస్ట్ రేంజ్ ఆఫసర్ శివన్న, డాక్టర్ మాధవి రాజారెడ్డి ప్రముఖులు డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్, డిసిసి మాజీ అధ్యక్షులు సుధాకర్, ఎన్జీఓ సంఘం కార్యదర్శి జయమ్మ, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు రమణ, శ్రీపురం సీతారామయ్య, రాచమడుగు సత్య ప్రకాష్, ఉపాధ్యాయురాలు ఇందిర తదితరులు ప్రసంగిస్తూ పలమనేరు పరిరక్షణ సమితి ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాల వల్ల ప్రజలకు అనేక విధాలుగా మేలు జరగడమే కాక, పలువురికి స్ఫూర్తిగా నిలవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పలు రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులైన డాక్టర్ ఎం మాధవి రెడ్డి మరియు డాక్టర్ పి.రాజారెడ్డి, డాక్టర్ ఎస్.సుశీల,జి శివన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఏ .ఎయని, ఎక్స్ సుబేదార్ మేజర్ కోనంగి గిరి ప్రసాద్, కె .లక్ష్మీ ప్రసన్న, స్పోర్ట్స్ విద్యార్థి, కె .కిషోర్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సిరికల్చర్,వి. శంకరమ్మ మున్సిపాలిటీ స్వీపర్, డి విద్యాసాగర్ పలమనేరు ఎంపీడీవో, వల్లెమ్మ శేఖర్ ఏఎన్ఎం, గంగవరం, కె.వేణు గోపాల్ పంచాయతీ కార్యదర్శి కలగటూరు,షేక్ అఫ్రోజ్ కంప్యూటర్ ఆపరేటర్ లకు జ్ఞాపికలు బహూకరించి వారు చేసిన సేవలను వివరిస్తూ పౌర సన్మానం చేసి ఉత్తమ సేవా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.పి.ఎస్.కార్యవర్గ సభ్యులు విజయకుమార్ రెడ్డి, దేవా, పొన్ముడి, నారాయణ, విజయకుమార్, సుబ్ర మణ్యం, రెడ్డెప్ప, ఆర్టీసీ దేవా, దొరస్వామి, శేఖర్, సాం బయ్య, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు

## శ్రీవారి సేవలో వైసీపీ ఎంపీ అనురాధ

**తిరుమల, మేజర్‌న్యూస్**

తిరుమల శ్రీవారిని వైసీ పీ ఎంపీ అనురాధ దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమ ర్పించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మం డపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందిం చగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల వైసీపీ ఎంపీ అ నురాధ మీడియాతో మాట్లాడుతూ నిన్న సీఎం చే పట్టిన కార్యక్రమం భారీ విజయాన్ని అందుకు ం దన్నారు. సీఎం జగన్ ను ప్రజలు తమ కుటుంబ సభ్యునిగా చూస్తున్నారని తెలిపారు. ప్రతి నిరు పేద కుటుంబానికి అండగా ఉన్నాడని కొనియా డారు. అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజల కు లబ్ధి చేకూర్చేలా పథకాలను అమలు చేస్తు న్నా రని స్పష్టం చేశారు. మనకి మంచి చేసిన సీఎం జగన్ ను మరో మారు సీఎం చేయాలని కోరు తున్నానని అన్నారు. ఓటు వేస్తున్నప్పుడు సీఎం జగన్ ను మాత్రమే చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన పార్టీ అధికారంలోకి వస్తే మీడియా సోదరులకు

# ప్రత్యేక గౌరవం

### జనసేన పార్టీ ఇన్‌చార్జి కొటా వినుత, చంద్రబాబు



మాట్లాడుతున్న కొటా వినుత

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జి వినుత కోటా శ్రీకాళహస్తి నియోజకవర్గం మీడియా ప్రతినిధులుతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీ రోటరీ క్లబ్ లో నియో జకవర్గం అందరి మీడియా ప్రతినిధులను ఆహ్వానించి నియో జకవర్గ ప్రజల సమస్యలను, మీడియా సోదరులు ఎదుర్కొ ంటున్న సమస్యలను చర్చించడం జరిగింది. జనసేన పార్టీ భాగస్వామ్యంతో ఏర్పడే ప్రభుత్వంలో మీడియా ప్రతిని ధులకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ కల్పిస్తూ, అన్ని రకాలుగా అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గేటెడ్ కమ్యూనిటీ తరహాలో ఇళ్లు నిర్మించి ఇస్తామని, మీడియా ప్రతినిధుల పిల్లల చదువులు కార్పొరేట్ స్థాయిలో ఉచి తంగా అందిస్తామని, ప్రతి మీడియా ప్రతినిది కుటుం బానికి ప్రభుత్వం తరపున కార్పొరేట్ స్థాయిలో 25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తామని, నెలసరి నిత్యావసర వస్తు వుల కొరకు ఫుడ్ కూపన్లు అందిస్తామని, ప్రతి నెలా మీడి యా సోదరులకు రవాణా సదుపాయం కోసం పెట్రోల్ ఎక్స్పెన్సెస్ ఇస్తామని, మీడియా ప్రతినిధుల ఇంట్లో చదువు కున్న యువతకి ఉచితంగా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీకి, పవన్ క ళ్యాణ్‌కి పూర్తిగా మద్దతు తెలిపి, ప్రజల గెలుపుకు పూర్తిగా సహకరించాలని ప్రతి ఒక్కరినీ కోరడం జరిగింది. సమా వేశం అనంతరం వినుత ప్రతి ఒక్కరికీ విందు భోజనంను స్వయంగా వడ్డించడం జరిగింది. అనంతరం జ్ఞాపికగా ప్రతి ఒక్కరికీ బహుమతులు అందించడం జరిగింది. మ ండల, పట్టణ అధ్యక్షులు దండి రాఘవయ్య, తోట గణేష్, కిరణ్ కుమార్, పేట చంద్ర శేఖర్, చిన్నతోటి నాగరాజు, భాగ్యలక్ష్మి, నాయకులు రవి కుమార్ రెడ్డి, కావలి శివ కుమార్, పేట చిరంజీవి, వాకాటి బాలాజీ, రాజేష్, సురే ష్, లక్ష్మి, రాజ్యలక్ష్మి, కవిత, భాస్కర్ బాబు, పాల్గొన్నారు.

## టీడీపీలోకి వలసల పరంపర

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన "పులివర్తి నాని"

**రామచంద్రపురం,మేజర్‌న్యూస్...** చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతోంది. ఉదయం రామచంద్రాపురం మండలం, గంగిరెడ్డిపల్లి పల్లెకు చెందిన 16 వైసీపీ సానుభూతిపరుల కుటుంబాలు పసుపు కండువాలు కప్పుకోగా...సాయంత్రం నెన్నూరు పం చాయితీకి చెందిన 8 కుటుంబాలు టీడీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో సైకిల్ ఎక్కారు.... రాష్ట్ర భవిష్యత్తు, నియోజకవర్గ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పులివర్తి నాని ప్రజా సమస్యలపై చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. పులివర్తి నాని గెలుపు కోసం కృషి చేస్తామని కొత్తగా పార్టీలోకి చేరిన దినేష్ రెడ్డి, మున్నార్, షాహిదా, వాసు రెడ్డి, రాజు రెడ్డి, ఉదయ్, సురేష్, కిరణ్, రోసమ్మ, రాంమూర్తి రెడ్డి లు ప్రతిజ్ఞ పూనారు.



పులివర్తి నానిని సన్మానిస్తున్న దృశ్యం

# పవన్ కళ్యాణ్‌లో ఒక ఆశ్చర్యమైన ఆలోచన శక్తి ఉంది

### చంద్రబాబు నాయుడులో ఒక అద్భుతమైన అనుభవత్వం ఉంది

### ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న



స్థానికులతో చర్చిస్తున్న యుగంధర్ పొన్న

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం, ఎస్ కే ఆర్ పురం గ్రామపంచాయతీలో జనం కోసం జనసేన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న హాజరయ్యారు. గ్రామంలో ఉన్న ప్రతీ ఇంటిని సందర్శించి, భవిష్యత్తు గ్యారెంటీ అంశాలను వివరి ంచారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌లో ఒక ఆశ్చర్యమైన ఆలోచన శక్తి ఉందని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడులో ఒక అద్భుతమైన అనుభవం ఉందని కొనియాడారు. వారిద్దరి సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభ్యున్నతి చెందడం ఖాయమని తెలిపారు. ఈ రాష్ట్రానికి, నియోజకవర్గానికి జనసేన తెలుగుదేశం పార్టీ ఆవశ్యకమని తెలియజేశారు. ఒకసారి అవకాశం ఇవ్వండని, తర్వాత కాలంలో రాయల పాలన తీసుకొస్తామని హామీ ఇచ్చారు. బాలసముద్రం మ ండలాన్ని మరో వేటికన్ సిటీ చేస్తామని, డిగ్రీ కాలేజ్, స్పోర్ట్స్ అకాడమీ, తీసుకొస్తామని హామీ ఇచ్చారు. గతంలో రోడ్ల సమస్యల మీద, హంశాపురం నుండి టీవీఎన్ఆర్ పురం వరకు అడుగు మార్గం ఉన్న రోడ్డు కోసం ఆవరణ నిరాహార దీక్ష చేశామని, ఆ మీదటే ఇటీవల కాలంలో పాలసముద్రం మండలముతో పాటు, మిగతా ఐదు మండలాల్లో కూడా రోడ్లు వేశారని తెలిపారు. వన దుర్గాపురం నుండి పాలసముద్ర వరకు చక్కటి రోడ్డు నిర్మాణం కొరకు గతంలో నిరసన దీక్ష చేశామన్నారు. కానీ ప్రస్తుతం మంచి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. రానున్న 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబులు ఒక స్థిరమైన మనసుతో, సంకల్పంతో, సాహసోపేతమైన ఒడంబడిక ద్వారా రాష్ట్రంలో సంపద సృష్టించి సంక్షేమ ఫలాలు అందించటానికి నడుం బిగించి ఉన్నారని, వారి ఇరువురికి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం సాధ్యమని, ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని ఇంటికి సాగనంపడం ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలసముద్రం మండల అధ్యక్షులు లతీష్, ఉపాధ్యక్షులు వాసు నాయుడు, నియోజకవర్గ యువజన కార్యదర్శి కోదండన్, బాలస ముద్రం మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, బాలకృష్ణాపురం పంచాయతీ అధ్యక్షులు పాల్ రాజ్, కార్యదర్శి రమేష్ మదన్, జనసేన నాయకులు ముత్తు కుమార్, జాఫర్, ఢిల్లీ, అయ్యప్ప, అరుణ్, శేఖర్, విజయ్, పాండియన్, శశి, సాయికుమార్, ఆది, పాలస ముద్రం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబశివన్, కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటి నగర్ మండల బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ చంద్రమౌళి, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నమలై, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, కార్వేటి నగర్ మ ండల ప్రధాన కార్యదర్శి రుద్ర, వెదురుకుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు అపురూప కలయిక

### ఆనాటి జ్ఞాపకాలతో నేడు తమతో పాటు చదువుకున్న స్నేహితులకు ఆర్థిక సహాయం




పూర్వ విద్యార్థుల కలయిక దృశ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు87-88 చదువుకున్న విద్యార్థులు భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ అనే పేరుతో సొసైటీ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు గతంలో నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూనేడు శ్రీకాళహస్తి తెలుగు గంగ కాలనీ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ఎదురుగా) ఉన్నటువంటి( తెలుగు గంగ గెస్ట్ హౌస్) ఆత్మీయ సమావేశం నిర్వహించుకున్నారు. వారి పాఠశాల చదివేటప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు మాట్లాడుతూ.. తాము శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు87-88 బ్యాచ్ నందు ఈ పాఠశాల నందు విద్యావ్యాసం నేర్చుకున్నామని నేడు తాము 380మంది మిత్రులు భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ అని స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని ,నేడు తమ మిత్రులంతా ఒక లక్ష రూపాయలు నిధులను ఏర్పాటు చేసి, తమతో పాటు చదువుకున్న సాటి స్నేహితులకు ఆర్థిక సహాయం అందజేశామని ,ఇక రానున్న రోజుల్లో తమ మిత్రులంతా మరింత ఆర్థిక సహాయం ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరికి జీవిత బీమాను కట్టే విధంగా కార్యాచరణ చేస్తామని, అదేవిధంగా తమ మిత్రులకు ఎటువంటి ప్రమాదం జరిగిన వెంటనే వారిని పరామర్శించి వారికి ఆర్థిక సహాయం చేసే విధంగా కార్యాచరణ చేశామని, ఇలా తమ మిత్రుల శ్రేయస్ కోసం తాము ఎల్లవేళల కృషి చేస్తామని ఈ పూర్వ విద్యార్థులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తకన్నప్ప ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ నాగశేషు అడ్వకేట్ రాజేశ్వరరావు అంజూర్ గిరిబాబు, సామాను శ్రీధర్ రెడ్డి శివ, బోర్డు సభ్యులు చింతామణి పాండు, మాజీ కౌన్సిలర్ ఆర్కాడ్ ముత్తు, ప్రదీప్ హరీష్, రాజశేఖర్, షాకీర్ ఆలీ, అరిగెల వేణు, ముత్యాల వెంకటకృష్ణ, లక్ష్మి, పరమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రదాత సీఎం జగన్

### ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



నూతన క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న భూమన అభినయ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి విద్యా ప్రదాతగా సీఎం జగన్ నిలిచారని ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి తెలిపారు. ఎస్వీయూ వైఎస్సార్ విద్యార్థి విభాగం అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో పద్మావతి పురం భూమన నివాసంలో 2024 నూతన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. భూమన అభినయ్ మాట్లాడు తూ ..విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం జగనన్న విద్యా దీవెన, వసతిదీవెన, అమ్మ ఒడి, ఫీజు రీయంబర్స్ మెంట్, వి దేశీ విద్యా దీవెన, సివిల్ సర్వీస్ ప్రోత్సాహక పథకం వంటి పథకాలను ప్రవేశ పెట్టారని తెలిపారు. విద్యార్థులు అందరూ ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులు ముని ,నరేష్ ,సాయి, వినోద్,రవి, మనోజ్, బోస్, కాశి, ప్రసన్న, హరి, గౌతమ్, చందు, లిఖిత్ పాల్గొన్నా రు.

### చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రభుత్వం

## అన్ని విధాల అభివృద్ధి జరుగుతుంది

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రం చంద్రబాబు తోనే అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం మండలం కొల్లాగుంట పంచాయతీలో మీ ఇంటికి మీ భవిష్యత్తు, మీ ఇంటికి మీ తామస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి చేపడితే చేపట్టే సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. కార్యకర్తల అభిమానులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ అధ్యక్షులు చెంగ్రాయాదవ్, రాజేందర్ రెడ్డి, రవి యాదవ్ నీది, తిరుమల నాథ్, రాజు, మోహన్, నాగేశ్వరరాజు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



నేతలతో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ థామస్

## దామర కుప్పంలో రంకేసిన గిత్తలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్**

సంక్రాంతి సంబరాల్లో భా గంగా జరిగే జల్లికట్టు వెదురుకుప్పం మండలంలో నిరంతరం జరుగుతుండడంతో జల్లికట్టును వీక్షించడానికి జ నంతండో పతండాలుగా తరలివస్తున్నారు. మండలంలోని దామర కుప్పంలో ఆదివారం జరిగిన జల్లికట్టు ఇందు కు నిదర్శనం. దామర కుప్పంలో జల్లికట్టు జరుగుతుందని ప్రచారం జిల్లాలోని నలుమూలలకు ప్రచారా న్ని యువ కులు సోషల్ మీడియా వేదికగా చేశారు.దీంతో ఆదివారం ఆ గ్రామానికి జనం అ ధి క సంఖ్యలో తరలివచ్చారు. జ ల్లికట్టు లో పాల్గొనడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి కోడె గిత్తలను తీసుకువచ్చారు. గి త్తల కొమ్ములకు రం గులు అద్ది కొమ్ములకు చెక్క పలకలను బ హుమతు లుగా కటారు. కొన్ని కోడెగిత్తలకు వివిధ ఆకృ తులతో కూడిన దేవుళ్ళ చిత్రపటా లను కట్టారు. గ్రామంలో అ ల్లెను ఏర్పాటు చేశారు. అల్లి నుండి జనం పైకి కోడెగి త్తలను వదిలారు. కోడెగిత్తలు యువకులపై కాలు గీరి రంకే సా యి. గిత్తలను నిలువరించడానికి యువకులు పడరాని పాట్లు పడ్డారు. కొన్ని గిత్తలను



జల్లికట్టు నిర్వహిస్తున్న దృశ్యం

నిలువరించి వాటికి కట్టిన బహుమతులను చేజిక్కించుకున్నారు. కొన్ని కోడెగిత్తలు యు వకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. జనం చేతి కి కోడెగి త్తలు చిక్క కుండా పోవడంతో యజమానులు ఆ నంద ంతో కే రింతలు కొట్టారు. మరికొన్ని యువకుల చే తికి చిక్కిబిక్కు మన్నాయి.



## ఐఆర్‌ఎం కళాశాలలో సినీ నటి ప్రణీత సందడి

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఐఆర్‌ఎం కళాశాలలో కళాశాల దినోత్సవ సందర్భంగా ప్రముఖ సినీ నటి ప్రణీత కళాశాలకు విచ్చేసి విద్యార్థిని,విద్యార్థులందరికీ ఉర్రుతలు ఉగించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బి.ఎం. దయానిధి మాట్లాడుతూ కళాశాలలో రోజురోజుకు అకాడమిక్ డెవలప్మెంట్ జరుగుతున్నాయని విద్యార్థులకు ట్రైనింగ్, ప్లేస్మెంట్ కి ప్రత్యేక స్థానం కల్పిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఐ ఆర్ ఎంలో ఐఐటి – నీట్ అకాడమీ నీ ప్రణీత చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం బీపీ నారాయణమూర్తి కళాశాల టాపర్లు అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ర్యాంప్ వాక్ నందు మిస్ కుప్పంగా కావ్య, మిస్టర్ కుప్పంగా జగదీష్‌లను ఎంపిక చేసి కిరీటాన్ని హీరోయిన్ ప్రణీత అందించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ వై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే చేయడం ఆనందమని గ్రాజివేటర్స్ అందరినీ అభినందించారు. ఐఐటి – నీట్ కోర్సులకి విజయవాడ, బెంగళూరుకు చెందిన ప్రముఖ అధ్యాపకులు వస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ లక్ష్మీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులతో పాటు పట్టణ ప్రముఖులు డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు.



### 8 నుండి 10వ తేదీ వరకు

## తిరుమలలో శ్రీ పురందరదాసుల ఆరాధనా మహోత్సవాలు

**తిరుమల మేజర్ న్యూస్:** కర్ణాటక సంగీత పితామహులు పురందర దాసుల ఆరాధనా మహోత్సవాలు టీటీడీ దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8 నుంచి 10వ తేదీ వరకు తిరుమల ఆస్థాన మండపంలో ఘనంగా జరుగనున్నాయి. మొదటిరోజైన ఫిబ్రవరి 8న ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగరసంకీర్తన కార్యక్రమాలు, పురందర సాహిత్య గోష్ఠి, వివిధ పీఠాధిపతుల మంగళాశాసనాలు, మధ్యాహ్నం సంకీర్తనమాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. రెండవ రోజైన ఫిబ్రవరి 9న ఉదయం 6 గంటలకు అలిపిరి చెంత పురందర దాసుల విగ్రహానికి పుష్పమాల సమర్పిస్తారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి ఆలయం నుండి నారాయణగిరి ఉద్యానవనం వరకు శ్రీవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు, ఊంజల్‌సేవ, దాససంకీర్తన కార్యక్రమాలు ఉంటాయి. చివరిరోజు ఫిబ్రవరి 10న ఉదయం సుప్రభాతం, ధ్యానం, సామూహిక భజన, నగర సంకీర్తన, హరిదాస రసరంజని కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 7న “శ్రీ వేంకటేశ్వర నవరత్న మాలిక”. ఫిబ్రవరి 7న తిరుమలలోని కల్యాణవేదికలో యువ కళాకారులతో “శ్రీ వేంకటేశ్వర నవరత్న మాలిక” గోష్ఠిగానం నిర్వహించనున్నారు. కళాకారులకు “యువ ప్రతిభ పురస్కారాలు”. సంగీత, నృత్య, వాద్య రంగాలలో నిష్ణాతులైన యువ కళాకారులకు ఈ ఏడాది మొదటిసారిగా టీటీడీ దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో “యువ ప్రతిభ పురస్కారాలు” అందజేస్తారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను టీటీడీ దాససాహిత్య ప్రాజెక్టు ప్రత్యేకాధికారి ఆనందతీర్థాచార్యులు పర్యవేక్షిస్తున్నారు.

# చంద్రగిరిలో చెవిరెడ్డి పెళ్లి కానుకలు పంపిణీ

### - నియోజకవర్గంలో పెళ్ళిజంటలకు ప్రతి ఒక్కరికీ అందిస్తాం - చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గంలో పెళ్లి జంటలకు ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లి కానుకలను అందజేస్తామని ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణం బీడీ కాలనీలో రెండు ముస్లీం జంటల పెళ్లి వేడుకల్లో హర్షిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి పెళ్లి కానుకలను ఇరువురి జంటలకు ఎంపీటీసీ సభ్యుడు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మస్తాన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలగా చంద్రగిరి నియోజకవర్గంలో పెళ్లి చేసుకున్న ప్రతి జంటకు పెళ్ళికానుకలు అందజేయడం ఆనవాయితీగా వస్తుందని వెల్లడించారు. పెళ్ళికానుకులను సేకరించిన ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. రానున్న ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిపించి ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కష్టం వచ్చినా, నష్టం వచ్చినా, పండగ వచ్చినా, ఇబ్బందులు వచ్చినా వ్యక్తిగతంగా ఆదుకుంటున్నారని మా కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని కోరారు. కరోనా సమయంలో ప్రజలకు ఎన్నో రకాలైన వస్తువులు, శానిటైజర్ మాత్రలు, ఆనందయ్య ముందు, కూరగాయలు, కోడిగుడ్లు అందజేశామని తెలియజేశారు.

ఎన్నో రకాలుగా ఆదుకుంటున్న మా కుటుం బాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో మోహిత్ రెడ్డి నాకంటే మెజారిటీతో గెలిపించాల న్నారు. కుల, మత, వర్గాలకు, పార్టీలకు అతీతంగా పెళ్లి కార్మికుల అందజేస్తున్నామని ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, సర్పంచులు రూపరామ్మూర్తి, అగరాల బాస్కర్ రెడ్డి, మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ మాస్తాన్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, అగరాల దేవారెడ్డి, నాయకులు సిద్ధిక్ భాషా, సూరి, మట్టిరెడ్డి నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తరఫున కుప్పం ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధం

### మాజీ రెస్కో సభ్యుడు పి.రామచంద్ర



**శాంతిపురం మేజర్ న్యూస్:** 1978 నుండి కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న రోజు నుంచి అహర్నిశలు40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందించానని కడపల్లి మాజీ ఎంపీటీసీ, మాజీ రెస్కో సభ్య దుగా పి రామచంద్ర అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ 1988 నుంచి కర్లగట్ట ఉపసర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ తరఫున బాధ్యతలు నిర్వర్తించానన్నారు. 1995 నుండి 2006 వరకు కడపల్లి సెగ్మెంట్కు ఎంపీటీసీగా కాంగ్రెస్ పార్టీ తరఫున సేవలందించానన్నారు. 2006 నుంచి 2013 వరకు కుప్పం రెస్కో సభ్యుడిగా పనిచేశానని 2014 సంవత్సరంలో రెస్కో ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించాలని తెలిపారు 1995 నుండి 2019 వరకు లేబర్ కాంట్రాక్ట్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు వహించానని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తన సేవలను గుర్తించి కుప్పం నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇస్తే బీసీ అభ్యర్థి అయిన తాను కాంగ్రెస్ పార్టీకి విశిష్ట సేవలు అందించడమే కాకుండా కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రత్యేక హోదాతో అభి వృద్ధి పథంలో దూసుకుపోయేందుకు కాంగ్రెస్ పార్టీ విశేష కృషి చేస్తుం దన్నారు. ప్రత్యేక హోదాతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమస్యలను తీర్చేందుకు కాంగ్రెస్ పార్టీ రావాలని జనం కోరుకుంటున్నారన్నారు. గతంలో తను ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడానికి ప్రయత్నించిన అధిష్టానం నిర్ణయం మేరకు టికెట్ వేరే వారికి దక్కిందని అయినా నిరాశ చెందకుండా పార్టీకి సేవలందించానన్నారు. రాహుల్ పాదయాత్రతో భారతదేశ ప్రజలలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయని అందులో భాగమే కర్ణాటక, తెలంగాణ, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగలిగిందన్నారు. ఇదే మా ర్పున ఆంధ్రప్రదేశ్ ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తు తం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రత్యేక హోదాకోసం ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు పోరాడుతానని చెప్పి అధికారంలోకి రాగానే హోదా కాడి పక్కన పడేసారన్నారు. ప్రత్యేక హోదా కోసం ప్రయత్నించమని ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు మొత్తుకున్నా ప్యాకేజీ చాలు హోదా వద్దన్న చంద్రబాబును ఈదఫా కూడా తెలుగు ప్రజలు పక్కనపెట్టే అవకాశాలున్నాయన్నారు. సంక్షేమం అభివృద్ధి ప్రస్తుత ప్రభుత్వం గాలికి వది లేసిందని అప్పులు కుప్పగా రాష్ట్రాన్ని మార్చేశారని ధ్వజమెత్తారు. కుప్పం నియోజ కవర్గానికి పరిశ్రమలు రావాలని, కుప్పం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు తాను కృషి చేస్తానని తెలిపారు. పార్టీ కార్యకర్తల నుండి రాష్ట్ర నేతల వరకు కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి విశేష కృషి చేస్తామని, ఐక్యతతో ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందని సెక్యులర్ పార్టీగా 130 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని జనం ఇప్పటికీ గుండెల్లో నిలుపుకున్నట్లు తెలిపారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీకి కష్ట సమయంలో ఊపిరిలూది 2004 నుంచి 14 వరకు అధికారంలోకి తెచ్చిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో తాము పని చేస్తామ న్నారు. ఆయన ముద్దుల తనయ షర్మిలమ్మ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపిందన్నారు. ఆమె నేతృతంలో మాజీ మంత్రి ఎం. రఘువీరారెడ్డి మాజీ ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ ఎంఎం పల్లం రాజుల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవం సంతరించుకొని మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రామచంద్రప్పతోపాటు నేతలు వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొదలియార్లకు అండగా టీడీపీ : కంచర్ల శ్రీకాంత్

### - మొదలియార్ సంఘం అధ్యక్షులుగా మునిరత్నం

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గ మొదలియార్ సాధికార సమితి సమావేశంను ఆదివారం ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , ఇంచార్జి పి.ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, చెక్కునత్తంమణి, బాలాజీ, దివాకర్, సూర్యప్రకాష్, అమర్నాథ్, తతిదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదలియార్లకు టీడీపీ అండగా ఉందని, రాబోయే ఎన్నికలలో కుప్పంలో చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీలో మొదలియార్లకు సముచిత స్థానం కల్పించామని అన్నారు.అనంతరం నియోజకవర్గ అధ్యక్షులుగా చిన్న బొగ్గుపల్లి మునిరత్నం ని,ఉపాధ్యక్షులుగా కుప్పం మున్సిపాలిటీ సూర్యప్రకాష్ ని,ప్రధాన కార్యదర్శి రామకుప్పం రవికుమార్, నియోజకవర్గ కోఆర్డినేటర్ గా చెక్కునత్తం మణి,యువత అధ్యక్షులుగా ఇ. ఆర్. బి బాలాజీ,సోషల్ మీడియా ఇంచార్జ్‌గా జనసేన బాలాజీ, కోశాధికారిగా నాగరాజు, సభ్యులు గా, లోకేష్, తిరుపతి, రాధాకృష్ణ ,కార్తీక్, మునికృష్ణ, జయరాం, బాల కుమార్, మంజు, అర్ముగంని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.







## సత్య దేవుని వెండి ఆభరణాలు బహుకరణ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజనాల బండ ఆంజనేయస్వామికి రూ 45 వేలు విలువచేసి వెండి ఆభరణాలు బహుకరించిన రావూరి గుణశేఖర్, సత్య ప్రమాణాలకు పేరు గాంచిన రాజనాలబండ ఆంజనేయస్వామి ఆలయానికి వైసీపీ నాయకుడు రావూరి గుణశేఖర్, డాక్టర్ రియ తిరుపతి మంగళం పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ షేక్ రోకియా బేగం కుటుంబ సమేతంగా స్వామి వారికి తమ మొక్కులను చెల్లించుకున్నారు సుమారు 45 వేల రూపాయలు విలువగల వెండి కిరీటం కళ్ళు ఆభరణాలను వారి స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రసాద్ ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాజుల చంద్రశేఖర్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ డాక్టర్ షేక్ రోకియా బేగం ఆదివారం బోయకొండ గంగమ్మను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పత్రిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు జగనన్న ప్రభుత్వం వచ్చాక ప్రాధాన్యత పెరిగిందని మహిళల యొక్క రక్షణ భద్రత విషయంలో అనేక సంస్కరణలను తీసుకురావడం జరిగిందని. ఇది పూర్తిగా మహిళా పక్షపాతి ప్రభుత్వమని రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళా ఈ ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. బోయకొండ గంగమ్మ అంటే ఎంతో విశ్వాసమని ఆమెని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధి చాలా వేగవంతంగా జరిగిందని తెలియజేశారు. ఆమెకు ఆలయ అధికారులు మరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చంద్రమౌళి ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఇక్కడ జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఈవో చంద్రమౌళి ఆమెకు వివరించడం జరిగినది.

## వైకాపా జిల్లా అధ్యక్షుడుగా వెంకటస్వామి



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయకొండ దగ్గర డిష్ సూరి కాంప్లెక్స్ నందు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు వై వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి సి చెన్నరయుడు జాయింట్ సెక్రెటరీ రత్న కిషోర్ వీరిని పార్టీ పరంగా ఎన్నిక అయినట్లు తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం నుండి ఉత్తరవులు అందటంతో ఆంధ్ర ప్రదేశ్ వైఎస్ఆర్సిపి దళిత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు బి మునీంద్ర నాయక్ ఎస్టి జిల్లా అధ్యక్షులు మర్యాదపూర్వకంగా ఇద్దరిని సన్మానించడం జరిగింది డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు శాసనసభ్యులు ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ మంత్రివర్యులు పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తంబళ్ళపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆశీస్సులతో వీరికి ఉత్తర్వులు రావడం జరిగింది వీరికి ప్రత్యేకతలు తెలిపారు మల్లారపు మధు మాట్లాడుతూ వస్తున్న ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ దళిత వాడల్లో ప్రతి ఇంటిని రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించి రాబోవు ఎలక్షన్ లో జగన్మోహన్ రెడ్డిని సీఎంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంత్రిని చేయుటకు మేమంతా కృషి చేస్తామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ భవన అధ్యక్షులు బ్యాంక్ రెడ్డప్ప వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గోవిందు డిష్ సూరి దళిత నాయకులు పాల్గొన్నారు.

## సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అందించాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** వ్యవసాయ రంగంలో సోలార్ సిస్టం ద్వారా విద్యుత్తును రైతులకు ప్రభుత్వం అందించాలని రైతు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆదివారం సాయంత్రం చిత్తూరు ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యుత్ వాడకం రాష్ట్రంలో మరింతగా పెరుగుతోందన్నారు వ్యవసాయ రంగంలో విద్యుత్ తప్పనిసరి కావడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ రాబడిని పెంచుకోవడానికి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో సోలార్ సిస్టంను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా విద్యుత్తుకు చెల్లించే ఖర్చు తగ్గించడంతోపాటు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం సోలార్ సిస్టంపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు జయచంద్ర చౌదరి కార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు

# స్వీయ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన





**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు స్వీయ నియంత్రణ, రక్షణతో కూడిన చైతన్యం కలిగి ఉండాలని మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె రాణి అన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె రాణి ఆధ్వర్యంలో అలిపిరి బధిరిలు పాఠశాలలో విద్యార్థులకు ఈనెల 23 నుంచి 28 వరకు స్వీయ నియంత్రణపై అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో బాలబాలికలు, స్త్రీల పైనజరిగే అరాచకాలు, అత్యాచారాలు, ఆకతాయిల అకృత్యాలు తరచూ జరుగుతున్నవి అటువంటి వాటిని ఎదుర్కోవాలంటే ముందుగా మనం అప్రమత్తంగా ఉండాలని, దీని కోసం స్వీయ రక్షణ పద్ధతుల పైన అవగాహన తో కూడిన చైతన్యం కలిగి ఉండాలని సూచించారు. సాధారణ స్త్రీల కన్నా దివ్యాంగనులు పైన ఇలాంటి అఘాయిత్యాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయని, ఎవరో వస్తారు ఏదో చేస్తారని మనము ఎదురు చూస్తూ కూర్చుంటే చెరిగే నష్టం ఎక్కువగా ఉంటుంది. అందుకని స్వీయ రక్షణ పద్ధతులు నేర్చుకోవడం ద్వారా అరాచకాలు, అత్యాచారాలు అకృత్యాలు కొంతవరకు తగ్గించవచ్చని సూచించారు. విద్యార్థులకు ప్రణాళికా బద్దంగా శిక్షణ ఇవ్వడానికి కరాటే మాస్టారు ధనుంజయులు సంతోష్ మార్షల్ ఆర్ట్స్ పైన మధ్య క్రింది పంచెస్ తో ఏ విధంగా అటాక్ చేయాలి ఫేసు, చెస్ట్, బిలో స్టమక్ నకు సంబంధించినవి వివరించారు. రెండు మూడు రోజుల్లో ఏ విధంగా మనల్ని మనం రక్షించుకోవాలో తెలిపారు. నాలుగవ రోజు మిగిలిన శరీర భాగాలను ఉపయోగించి మనల్ని మనము ఏవిధంగా కాపాడుకోవాలో మార్షల్ ఆర్ట్స్ ద్వారాతెలిపారు. జరిగినవన్నీ కూడా రివైజ్ చేశారు. ఐదవ రోజు ఎవరైనా మనల్ని అటాక్ చేస్తే ఎలా తిప్పి కొట్టాలో చాలా సూక్ష్మ పద్ధతుల ద్వారా కొన్ని మెలకువలతో వివరించారు. చివరి రోజు మనకు అందుబాటులో ఉన్న కొన్ని వనరులను, వస్తువులను ఉపయోగించి ఏ విధంగా తమని తాము రక్షించుకోవాలో చక్కటి చిట్కాలతో వివరించి చేసి చూపించారు.విద్యార్థుల చేత చేయించారు. ఈ శిక్షణలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ విద్య ద్వారా విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందింప చేసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర రీసెర్చ్ అసిస్టెంట్ డాక్టర్ ఎమ్. ఇంద్రాణి, వి.ప్రీతి బదిరుల హాస్టల్ నిర్వాహకులు, ప్రిన్సిపల్ రమణమూర్తి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగసాధకులకు యోగామృతం పంపిణీ

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ యోగ గురువు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగసాధకులకు ఆదివారం యోగామృతం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ విచ్చేసి మాట్లాడారు. నేటి సమాజంలో మాంసాహారంపై మక్కువ పెంచుకొని జంక్ ఫుడ్ ను అలవాటు చేసుకొని జొమాటో, స్విగ్గ్య లపై ఆధారపడి శరీరాన్ని గుల్ల చేసుకుంటున్నారు. ఇటువంటి తరుణంలో ఉచితంగా యోగవిద్యను నేర్పిస్తూ ప్రతిఆదివారం మాంసాహారం బదులు యోగామృతం అంటే వివిధ పోషక విలువలు గల శాఖాహారంను ఉచితంగా అందించి వారి ఆరోగ్యపరిరక్షణకు యోగసాధకులు నడుంకట్టడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మంచి యోగసాధకులను గుర్తించి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రిటైర్డ్ డిప్యూటీ ఇ.ఓ.రామస్వామి టిషర్ట్ లను బహుకరించారు. వాకర్స్ కు యోగసాధకులకు ఆర్కాట్ కృష్ణప్రసాద్ చేతులమీదుగా యోగామృతాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు వెంకటేశ్వర్లు గుత్తా బాలాజీ, రామస్వామి, కృష్ణంరాజు, నరసింహయ్య, చంద్ర, కమలమ్మ పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైసీపీలో చేరిన 40 కుటుంబాలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండలం మల్లనూరు పంచాయతీ తాయప్ప కొట్టాలు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో వైసీపీలో చేరారు. టిడిపి నుండి వైసీపీలో చేరిన వారికి ఎమ్మెల్సీ భరత్ పార్టీ కండువాతో స్వాగతం పలికారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాతే తమకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని రానున్న ఎన్నికల్లో కుప్పం లో ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించుకుంటామని వైసిపిలో చేరి నేతలు తెలిపారు.



## సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గెలిపించండి - ఎమ్మెల్సీ భరత్

**కుప్పం, మేజర్‌న్యూస్:** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు బైరుగాని పల్లి లో ఆదివారం ఎమ్మెల్సీ భరత్ వార్డు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు రానున్న ఎన్నికల్లో వైసిపి కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు అండగా ఉండి ఆశీర్వదించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.



## కళాకారులు ఉన్నత శిఖరాలకు చేరాలి

– వైసిపి మహిళా నేత బియ్యపు పవిత్ర రెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ప్రైడ్ ఇండియాన్ కల్చర్ నృత్రోసవ్ ఆధ్వర్యంలో వివిఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శనలలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి రెడ్డి కుమార్తె శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు పాల్గొన్నారు. అనంతరం శ్రీపవిత్ర రెడ్డి బియ్యపుని ప్రైడ్ ఇండియన్ కల్చర్స్ సీఈవో డాక్టర్ కోలా వెంకటేశ్వరరావు సన్మానించారు. ఈ సందర్భంగా పవిత్ర రెడ్డి తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుని మాట్లాడుతూ తన ప్రదర్శన చూసి తను చిన్నతనంలో నృత్య ను చుసి తన కన్న తల్లి తన నాట్యాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్న ఆనందభాష్పాలు సందర్భం గుర్తొస్తుందని నేడు ఇక్కడ నృత్యం చేసిన కళాకారుల నైపుణ్యాన్ని చూసి తనుకు అదే విధంగా కన్నీళ్లు వచ్చాయని ఇక్కడ ప్రదర్శన ప్రతి ఒక్క కళాకారులకి కళాభివందనాలు తెలియజేస్తున్నాను అన్నారు. ఇక్కడ ప్రదర్శన చేసిన ప్రతి ఒక్క కళాకారునికి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని నేను కోరుకుంటున్నానని తెలియజేశారు.

## ఆస్తికోసం కన్నతల్లిని కొడవలితో నరికిన కసాయి కూతురు



రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:ఆస్తి కోసం కన్న తల్లిని కొడవలితో కుమార్తె దాడి చేసి గాయపరిచిన సంఘటన రొంపిచెర్ల మండలం, బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీలో ఆదివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. రెడ్డివారిపల్లెకు చెందిన ఎన్.లక్ష్మీదేవి (70) కి ఐదుగురు కుమార్తెలు. అందరికీ వివాహాలు చేశారు. తనకు ఉన్న ఆస్తి ని అందరికీ పంచి ఐదు ఎకరాల భూమిని తన పేరుతో పెట్టుకుంది. అయితే ఆ ఆస్తి కాజే యాలని మూడవ కుమార్తె కృష్ణవేణి ప్రయత్నం చేశారు. దీనితో తల్లి లక్ష్మీదేవి ఆర్డీవో కోర్టులో కేసు వేసింది. అధికారులు భూ వివాదాన్ని పరి శీలించి, ఆ భూమి తల్లి లక్ష్మీదేవి చెందుతుందని నిర్ధారించారు. దీనిని తట్టుకోలేక కసాయి కు మార్తె కృష్ణవేణి తల్లిని కొడవలి నరికింది. ఆది వారం బట్టలు ఉతకడానికి తన పెద్ద కుమార్తె నాగరత్నమ్మతో కలిసి తన తల్లి బావి దగ్గరకు వెళుతుండగా మూడవ కుమార్తె కృష్ణవేణి కొడ వలితో నరిగిందని తెలిపారు. అలాగే అల్లుడు రాగల సుధాకర్ కట్టెలతో నా పెద్ద కుమార్తె పై కూడా దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. దీంతో గాయపడిన తల్లిని చికిత్స కోసం అన్న మయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రొంపిచెర్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కుమ్మర సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మయ్య



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**కుమ్మరల అభివృద్ధి సంక్షేమ సమితి సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా ధరణికోట లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవి కుమార్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా అధ్యక్షుడు ను ఎంపిక చేసి నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ధరణికోట లక్ష్మయ్య మాట్లాడుతూ కుమ్మరల ఉన్నతికి, సంగం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. తనమీద నమ్మకంతో రాష్ట్ర కమిటీ ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

## మొదలియార్ యువత అధ్యక్షులుగా ఇ.ఆర్.బి బాలాజీ



కుప్పం, మేజర్‌న్యూస్: కుప్పం నియోజ కవర్గం మొదలియార్ సంఘం యువత అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ యువ నేత ఇ. ఆర్.బి బాలాజీ నీ ఆదివారం ఎన్నిక య్యారు.కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మొదలియార్ సాధికార సమితి సమావేశంలో ఇ. ఆర్.బి బాలాజీ నీ ఏకగ్రీవంగా కుప్పం నియోజకవర్గ మొదలియార్ సంఘం యువత అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గంలో యువతను బలోపేతం చేస్తూ మొదలియార్ సంఘం అభివృద్ధికి తమ వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అభివృద్ధి చేశాను... ఆదరించండి : ఎమ్మెల్యే



**వి.కోట మేజర్ న్యూస్** ...వి.కోట మండల వైయస్ఆర్ ఆసరా పథకము నాల్గవ విడత మంజూరైన నిధులు పంపిణీ" కార్యక్రమంలో భాగంగా వి.కోట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానం నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే డా. వెంకటేగౌడ విచ్చేసారు. మొత్తం 1290 గ్రూప్ లకి గానూ వైయస్సార్ ఆసరా పథకము నాల్గవ విడతలో రూ. 11కోట్ల77లక్షలను అర్హత గల లబ్ధిదారులైన మహిళలకు సంబందించిన మెగా చెక్కును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మొదటగా వి. కోట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, వెలుగు మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం సభా ప్రాంగణంనకు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి జగనన్న చిత్రపటానికి నాయకులు,మహిళలతో కలసి పాలాభిషేకం జరిపించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న మన రాష్ట్రానికి దొరికిన ఆణిముత్యమని, మన కష్టాలు తీర్చేందుకు రాజశేఖర్ రెడ్డి ఇంటింటికి పంపిన పెద్ద కొడుకే జగనన్న అని ఉద్ఘాటించారు. 2019 ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన మాటప్రకారం డ్వాక్రా లోని అక్కచెల్లమ్మల రుణాలను 4 విడతల్లో మాఫీ చేస్తానని చెప్పి చేసి మాట నిలబెట్టుకొన్న జగనన్నకు మనమందరం అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని గుర్తుచేశారు. పలమనేరు నియోజకవర్గంలోని ప్రతీ గడపకు ఎన్నికల ముందు,ఎన్నికల తర్వాత అనేక పర్యాయాలు సందర్శించి ప్రజల బాగోగులు చూస్తూ సేవ చేస్తున్నానని అన్నారు. ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు స్థానికంగా అందుబాటులో ఉంటున్న తనను మండల ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని జెండాలు జతకట్టినా గెలిచేది మాత్రం వైసిపి జెండానేనని, అలాంటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ దీవించాలని విన్నవించారు. వక్తలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో చంద్రబాబు అత్యంత నమ్మక ద్రోహి అని, వారి అసత్య హామీలను మరోసారి నమ్మేందుకు ఎవ్వరూ సిద్ధంగా లేరని , అమలుకు సాధ్యంకాని హామీలను నమ్మకండని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ నాయకులు ఆర్వీఎస్ బోస్ , ఎంపీపీ యువరాజ్ ,వైకాపా కన్వీనర్ డా.బాలగురునాథ్, జడ్పీ ప్రత్యేక అతిథి గౌస్, సింగిల్విండో చైర్మన్ గోపి రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రతాప్ రెడ్డి , మాజీ సర్పంచ్ బాబురావు, మండలంలోని సర్పంచులు , ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, తాసిల్దారు చిట్టిబాబు, వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు, వి. కోట మండల వైకాపా నాయకులు, అధికారులు, పెద్దఎత్తున మహిళలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

## వైఎస్సార్సీపీ జిల్లా యువత సంయుక్త కార్యదర్శిగా ప్రశాంత్ రెడ్డి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్**

: వైఎస్సార్సీపీ జిల్లా యువత సంయుక్త కార్యదర్శిగా రొంపిచెర్ల మండలానికి చెందిన వి.రెడ్డి ప్రశాంత్ రెడ్డిని నియమిస్తూ వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ చిత్తూరు జిల్లా యువత విభాగంను ఏర్పాటు చేశారు. అందులో రొంపిచెర్ల మండలానికి చెందిన వి.రెడ్డి ప్రశాంత్ రెడ్డికి అవకాశం కల్పించారు. వైఎస్సార్సీపీ పార్టీ అభివృద్ధికి చురుకుగా పని చేసినందుకు తన సేవలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ అవకాశం కల్పించారని అన్నారు. తన నియామకానికి, ఈ పదవి అందజేయడానికి కృషి చేసిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డికి రుణ పడి వుంటానని అన్నారు. తన పై నమ్మకం వుంచి పదవి ఇచ్చినందుకు వైఎస్సార్సీపీ జిల్లా స్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్** : శ్రీకాళహస్తి మండలం, చుక్కల నిడిగిండ్లు,టిఎంవి కండ్రిగ, తొండమనాడు పేట గ్రామాల నందు ఇంటి ంటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇం చార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వ హించారు. వచ్చే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి చుక్కల నిడిగిండ్లు, టీఎంవి కండ్రిగ, తొండమనాడు పేట గ్రామ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. మండల అధ్యక్షులు కామేష్ యాదవ్,క్లస్టర్ బత్తిరెడ్డి, యూనిట్ దొరరాజ్ రెడ్డి, చెంచయ్య నాయుడు,రవీంద్ర రెడ్డి,దసరాధ చారి, చలంతి నాయుడు, శుభా షిణి, చుక్కల రమేష్, నరసింహరాజు, ఈశ్వర్ రెడ్డి,సహదేవ రెడ్డి,శివకుమార్ ,గురువారెడ్డి,మోహన్ రెడ్డి,మునీయ్య,పాల్గొన్నరు.

# ఉపాదా హామీ పథకం ద్వారా ప్రతి నిరుపేదకు లబ్ధి : పిడి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్** :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని ఎన్ఆర్ఈజీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. చంద్రగిరి మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఉపాధి హామీ బహిరంగ సభ సమావేశం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి అధ్యక్షతన జరి గింది. ఈ సందర్భంగా పిడి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా నిరుపేదలను ఆదుకుంటున్నామని, ప్రతి ఒక్కరికి వంద రోజుల పని దినాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ పథకాన్ని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని ఆయన కోరారు. అనంతరం ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకంలో రాష్ట్రంలో ప్రతి కుటుంబం లబ్ధి పొందిందని, ప్రతి కుటుంబ సభ్యుడు ఈ పథకంలో పనిచేశారన్నారు. చంద్రగిరి మండలంలో 21 పంచాయతీలలో లక్ష మందికి పైగా కూలీలు ఈ పథకం కింద పని చేశారని, దాదాపు ఏడు కోట్ల రూపాయల నిధులు కూలీలకు అందజేశామని తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలులో ఎలాంటి ఆకుతో లేకుండా గ్రామ స్థాయి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి కూలీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అకౌంట్ కి డబ్బులు పంపడం జరిగిందన్నారు. . ఎంపీటీసీ సభ్యులు బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, సులోచన, సర్పంచులు రూప రామ్మూర్తి, రేవతి ప్రకాష్ రెడ్డి, ఎ ంపీడీవో బాలాజీ నాయక్, ఏపీ డి పద్మలత, డివివో భాగ్యలక్ష్మి, ఎస్ఆర్పి నాగ రాజు, రాస నాయుడు, ఏపీవో జ్యోతి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అధికా రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

10వేలు రికవరీ...మహాత్మా గాంధీ ఉపాధి పథకంలో భాగంగా చంద్రగిరి మండలంలో నిర్వహించిన ఆడిట్ బహిరంగ సభ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టె ంట్లుకు సంబంధించి పదివేల రూపాయలు రికవరీ చేస్తున్నట్లు పిడి శ్రీనివాస్ ప్రసాద్ వెల్లడించారు. ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్లు కొన్ని పనులకు సంబంధించి సరైన రికార్డులు లేకపోవడంతో రికవరీ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విధులు నిర్వహణలో ఎవరు అశ్రద్ధ చూపిన చర్యలు తప్పవని వెల్లడించారు. ఎట్టి పరిస్థితుల్లో అశ్రద్ధ వహించకుండా ఉపాధి పనులు విరివిగా చేపించాలని కోరారు. కూ లీలకు ఉపాధి హామీ పనుల వద్దనే వసతులు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని ఆయన ఆదేశించారు.

## టిడిపి అధికారంలోకి రాగానే ఉపకులాల వారీగా నిధులు కేటాయింపు

### జయహెూ బీసీ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:**టిడిపి అధికారంలోకి రాగానే ఉపకులాల వారీగా నిధులు కేటాయింపు జరుగుతుందని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు పరంధామయ్య చెప్పారు.టిడిపి రాష్ట్ర హైకమాండ్ పిలుపుమేరకు ఆదివారం సత్యవేడులో బీసీ సెల్ అధ్యక్షులు పరంధామయ్య అధ్యక్షతన జయహెూ బీసీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా టిడిపి మాజీ ఎమ్మెల్యే హేమలత,నియోజకవర్గ ఇన్చార్జ్ హెలెన్,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి,మాజీ ఎంపీపీ మస్తాన్ తదితరులు హాజంయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ బీసీ సెల్ అ ధ్య క్షులు పరంధామయ్య మాట్లాడుతూ ప్రస్తుత వైసిపి పాలనలో బీసీ వర్గాలకు తీరని ద్రోహం జరిగిందన్నారు.బీసీల సంక్షేమం కోసం ఎటువంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించిన దాఖలాలు లేవు అన్నారు.అయితే బీసీలకు సముచిత స్థానం కల్పించడంతోపాటు,వారి ఆర్థిక ఉన్నతకి తమ ప్రభుత్వం అధికా రంలోకి రాగానే చర్యలు చేపడుతుందని ఇప్పటికే నారా లోకేష్ ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇందులో భాగంగానే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బీసీల కోసం ప్రత్యేక మేనిఫెస్టోను టిడిపి ప్రకటిస్తుందన్నారు.దీంతోపాటు అధికారం చేపట్టగానే బీసీలకు పర్మనెంట్ కుల ధ్రువీకరణ పత్రాలను కూడా అందిస్తుందన్నారు.ఈ నేపథ్యంలోనే బీసీ సమస్యలను తెలుసుకోవడానికి జనవరి 4 నుంచి జయహెూ బీసీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఇది రెండు నెలల పాటు కొనసాగుతున్నారు.ప్రధానంగా బీసీలు ఎదుర్కొంటున్న ప లు సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకొని రాష్ట్ర హైకమాండ్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.దీంతోపాటు బీసీ వర్గాలకు ప్రత్యేక రక్షణ చట్టం కూడా తీసుకురావడానికి టిడిపి కట్టుబడి ఉన్నట్టు ఆయన స్పష్టం చేశారు.అయితే రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని సాగనంపడానికి బీసీ వర్గాలందరూ సంఘటితంగా పోరాడాల్సిన తరుణం ఆసన్నమైంది అన్నారు.తద్వారా టిడిపిని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడాల్సిన అవసరం ఉందన్నారు.అంతకు మునుపు టిడిపి నియోజవర్గం ఇంచార్జ డాక్టర్ హెలెన్ నాయకులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం జయహెూ బీసీ,ఐక్యమత్యం వర్ధిల్లాలి అంటూ పలువురు బీసీ నాయకులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు సదాశివం ,మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్, స్థానిక టిడిపి పట్టణ అధ్యక్షులు షణ్ముగం,నాగలాపురం టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, శివ, నరేంద్ర,చిట్టేటి పృథ్వి, వెంకటేశ్వర్లు బాలసుబ్రమణ్యం, దయానిధి,గోవింద చౌదరి, వెంకట కృష్ణయ్య,సురేష్ కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కుప్పం, మేజర్ న్యూస్:**కుప్పం మండలం మల్లానూరు పంచాయతీ మోట్లచేను గ్రామానికి చెందిన "కనకమ్మ అలాగే కుప్పం మున్సిపాలిటీ 8వార్డుకి చెందిన "షణ్ముగం " మరణించిన విషయం తెలుసుకుని"కుప్పం నియోజకవర్గ వైయస్ ఆర్ సీపీ ఇంచార్జ్ మరియు శాసనమండలి సభ్యులు కే ఆర్ జె భరత్ వారి పార్థివ దేహానికి నివాళి అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేసి ప్రతి కుటుంబానికి 10వేల రూపాయలు చొప్పున ఆర్థికసాయం అందించారు.





# మహిళల ఆనందమే.. జగనన్నకు శ్రీరామరక్ష...

- "ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్న పెద్ద కొడుకు జగనన్న"
- పెనుమూరులో వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల పండుగ
- మండలంలో 887 సంఘాలకు రూ.7 కోట్ల 80 లక్షల నిధులు మంజూరు
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళా కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ వారి కుటుంబాలలో మహిళల ఆనందమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి శ్రీరామరక్ష అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి అన్నారు. ఆదివారం పెనుమూరులోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత చెక్కుల పంపిణీ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటాన్ని డోక్రా సంఘ మహిళలతో పాలాభిషేక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం నాలుగోవిడత ఆర్థిక సాయాన్ని విడుదల చేశారు.ఆసరా పథకం ద్వారా రాష్ట్రంలోని అక్క చెల్లెమ్మలకు స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78.94 లక్షల మంది మహిళల ఖాతాల్లో రూ. 25,571 కోట్లు జమ చేయడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు ప్రభుత్వ పరంగా అండదండలు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంల ఎక్కడా లంచాలు ఉండవు, వివక్ష ఉండదన్నారు. ఈ మొత్తం డబ్బును ఎలా ఖర్చుచేసుకోవాలన్నదీ మీ అభిమతానికే విడిపెట్టానని వెల్లడించారు. ఒక్క ఆసరా పథకం కింద ఇప్పటి వరకు అక్షరాలా 25,571 కోట్లు ఇచ్చామని వివరించారు. మహిళలకు తోడ్పాటు ఇస్తూ, సలహాలు ఇస్తూ.. ఈ ప్రభుత్వం నిలబడుతోందన్నారు. వైఎస్సార్ ఆసరా, చేయూత, సున్నా వడ్డీ ద్వారా అనేక కార్యక్రమాలను క్రోడీకరించామని తెలిపారు. ఈ డబ్బుతో అక్కచెల్లెమ్మలు రకరకాల వ్యాపారాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. గత చంద్రబాబు హయాంలో పొదుపు సంఘాలకు సంబంధించి సగటున వారికి వచ్చే బ్యాంకుల రుణాలు రూ.14 వేల కోట్లు అయితే, ఇప్పుడు బ్యాంకుల ద్వారా ఏటా రూ. 30 వేల కోట్లు సగటున అందుతున్నాయని తెలిపారు. 99.55 శాతం రుణాలను పొదుపు సంఘాలు చెల్లిస్తున్నాయని పేర్కొన్నారు. ఏపీ లో పొదుపు సంఘాలు దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని చెప్పారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులతో మాట్లాడి వడ్డీ శాతాలను తగ్గించామని వివరించడం కూడా జరిగిందన్నారు. ఇంకా తగ్గించేలా బ్యాంకర్లపై ఒత్తిడి తీసుకొస్తున్నాని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు వల్ల దెబ్బతిన్న పొదుపు సంఘాల ఉద్యమం.. మళ్లీ ఊపిరి పోసుకుందన్నారు. ఎన్‌పీఏలు, ఓవర్ డ్యూలు కేవలం 0.45 శాతం మాత్రమే ఉన్నాయని.. అదే, గత ప్రభుత్వం హయాంలో అయితే 18.36 శాతంగా ఉండేవని తెలిపారు. రుణాలు మాఫీ చేస్తానని చంద్రబాబు గత ఎన్నికల్లో చెప్పారని.. కానీ, వారిని నిలువునా ముంచేశారన్నారు. 2016 అక్టోబర్ నుంచి కూడా సున్నా వడ్డీ రుణాల పథకాన్ని చంద్రబాబు నిలిపేశారని ఆరోపించారు. దీంతో రూ. 3 వేల కోట్ల వడ్డీలు, చక్రవడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నెలకొందని వివరించారు. అందుకే తిరిగి సున్నా వడ్డీ కింద రుణాలు వచ్చే పరిస్థితిని తీసుకొచ్చామని తెలిపారు. మహిళా సాధికారితే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. డ్వాక్రా మహిళలకు అండగా ఉంటానని పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అక్కచెల్లెమ్మలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కమలాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ దాము, మండల ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ కళావతి, పెనుమూరు శిక్షణ డిఎస్పి పవన్ కుమార్, వెలుగు ఏపీఎం హరికృష్ణ రెడ్డి మండల శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది, డోక్రా సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య అన్నదానానికి 50 బియ్యం బస్తాలు విరాళం

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీ కాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానంకి శ్రీకాళహస్తి పట్టణం వాస్తవ్యులు భక్తల కిరణ్ స్వర్ణలత వారి కుమారుడు తన్విష్ జన్మదిన సందర్భంగా అన్నదానానికి 50 బియ్యం బస్తాలను శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంలో దేవస్థానానికి విరాళంగా అందజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర దివ్య క్షేత్రానికి కిరణ్ స్వర్ణలత దంపతులు వారి కుమారుడు తన్విష్ జన్మదిన సందర్భంగా అన్నదానానికి 50 బియ్యం బస్తాలను విరాళంగా అందజేశారు. నిత్య అన్నదానంలో అనేకమంది భక్తులు అన్నదానంలో పాల్గొంటారు. ప్రతిరోజు సుమారు 7000 మంది అన్నప్రసాదాన్ని స్వీకరిస్తుంటారు. అటువంటి అన్నదానం కోసం 50 బియ్యం బస్తాలు ఇవ్వడం చాలా ఆనందకరమైనది. వారికి వారి కుటుంబ సభ్యులందరికీ కూడా తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను. అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్ని దానాల్లో కూడా అన్నదానం గొప్పదైన దానం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు తోకల సుధాకర్, దాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## షర్మిలను కలిసిన కేశవరాజు

**కుప్పం, మేజర్ న్యూస్:** ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలను కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లా యూత్ అధ్యక్షులు కేశవరాజు ఆదివారం కలిశారు. ఎంతమంది పార్టీలు మారిన తాను నమ్మిన సిద్ధాంతాల కోసం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగానని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇవ్వాలని కోరగా, రానున్న ఎన్నికల్లో యువతకే అవకాశం ఇస్తామని, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని షర్మిల సూచించినట్లు ఆయన తెలిపారు.



## సమాజంలో బ్రాహ్మణులకు గౌరవ ప్రథమస్థానం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** అత్యంత ఆధ్యాత్మిక పూజలు, పరమ పవిత్రమైన సమాజ హిత కార్యక్రమాలు చేపడుతూ సమాజానికి ఆధ్యాత్మికతను పంచుతున్న బ్రాహ్మణులకు సమాజంలో ఒక గౌరవ ప్రదమైన స్థానం ఉందని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. అఖిల బ్రాహ్మణ కళ్యాకోపాద్యాయ వివాహ సమాచార కేంద్రాల సంఘం, తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఇస్కాన్ మందిరం ఎదురుగానున్న శ్రీకంచి పాదుకా మండపంలో అఖిల భారత స్థాయిలో 32వ బ్రాహ్మన వధూవరుల వివాహ పరిచయ వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ భూమన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. రెండు దశాబ్దాలుగా బ్రాహ్మణ వధూవర వివాహ వేదిక చేపపడుతూ బ్రాహ్మణుల కల్యాణాలకు తోవడం, వృద్ధులకు సామూహిక షష్టిపూర్తి, భీమరథ శాంతి, సహస్ర చంద్రదర్శనం, శాంతి హోమంలో సనాతన ధర్మం, సంస్కృతిని కొనసాగించడం చిరస్మరణీయమన్నారు. నేడు మారుతున్న సమాజంలో కనుమరగవుతున్న విలువల నేపథ్యంలో సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సంస్కృతిని కాపాడుతున్న సీఆర్. శేషగిరిరావు అభినందనీయుడని




కొనియోదారు. నవాతన ధర్మాన్ని, ఆచారాన్ని కాపాడుతూ గొప్ప తాత్వికత గుణంలో బ్రాహ్మణ కుటుంబీలకు ఆదరించడం సంతోషకరమన్నారు. బ్రాహ్మణులు ఆర్థిక సంపన్నులు కాకపోయినా సనాతన, సంస్కృతి పాటిస్తూ సమాజానికి చక్కటి సందేశాన్ని అందిస్తున్న సమాజ హితకారకులని తెలిపారు. ఈ సందర్భంగా సామూహిక షష్టిపూర్తి జరువుకుంటున్న వృద్ధ బ్రాహ్మణ దంపతులను ఆయన అక్షింతలతో ఆశీర్వదించారు. నిర్వాహకుడు సీఆర్ శేషగిరిరావు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 32 వివాహ పరిచయ వేదికలు రేపట్టి వేలాది మంది బ్రాహ్మణ యువతి యువకులకు వివాహాలు జరిపించడం మహద్భాగ్యంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి హాజరై ఆశీస్సులు అందించడం ఆయన మానవతా దృక్పదానికి నిదర్శనమన్నారు. అనంతరం సుమారు 20 మంది వృద్ధ బ్రాహ్మణ దంపతులకు సామూహిక షష్టిపూర్తి శాస్త్రోక్తంగా నిర్వహించారు. వీరికి పట్టు వస్త్రాలు, బంగారు తాలిబోట్లు అందజేశారు. అలాగే 70 ఏళ్లు, 80 ఏళ్లు నిండిన వృద్ధులకు భీమరథ శాంతి, సహస్ర చంద్రదర్శనం, శాంతి హోమం నిర్వహించారు. ఆనంతరం ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకవి నిర్వహించిన వధూవరుల వివాహ పరిచయ వేదికలో సుమారు 500 పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీకే.రావు, బ్రాహ్మణ ఓపెన్ ఫోరం చైర్మన్ రమణమూర్తి, ఎస్వోబీఎంఎస్ వైస్ చైర్మర్ ఏఎల్ఎన్. శాస్త్రి, బ్రాహ్మణ ప్రతినిధులు రామమూర్తి, వై.సూర్యనారాయణ, కిరణ్ కుమార్, వేదిక్ వర్శిటీ ప్రొఫెసర్ ముబ్రమణ్యం, చిత్రవు హనుమంతరావు, డాక్టర్ స్వరాజ్యలక్ష్మి, ద్రాక్షాయిణి అర్చకుడు జోసుల రామకృష్ణ, బ్రాహ్మణ కుటుంబీకులు పాల్గొన్నారు.



# షర్మిల రాకతో

## కాంగ్రెస్‌లో నూతన ఉత్తేజం..





























## శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్స్ ఉచిత వైద్య శిబిరం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో భరద్వాజ తీర్థం దగ్గర వృద్ధాశ్రమంలో వున్న దాదాపు 50 మంది వృద్ధులకు శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ వారు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న వృద్ధులకు ఉచితంగా రక్త పరీక్షలు, బి. పి, షుగర్ పరీక్షలు చేసి డాక్టర్ లచే అవసరమగు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ఈ. ఓ. రామారావు, చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఎంజీఎం హాస్పిటల్స్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు. దేవస్థానం ఈ.ఓ. రామారావు మాట్లాడుతూ వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం కోసం అడిగిన వెంటనే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు డైరెక్టర్ మయూర్ కి ధన్యవాదములు అని అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయటంలో ఎంజీఎం వారు ఎప్పటికి ముందుంటారని తెలిపారు.దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో ఎంజీఎం హాస్పిటల్స్ నందు సకల సౌకర్యాలతో తక్కువ ధరలకే వైద్యం అందిస్తున్నారని అన్నిరకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని శ్రీకాళహస్తి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలా హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ హాస్పిటల్స్ నందు అత్యవసర సేవలకై 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉంటారని అలాగే ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, అన్ని రకాల ఇన్సూరెన్సు సేవలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వివేక్ చైతన్య ,డాక్టర్ అర్చన, డాక్టర్ పార్థిపన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా వైసీపీ డాక్టర్ విభాగ కమిటీ అధ్యక్షుడిగా డా. సుధీర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** వైసీపీ చిత్తూరు జిల్లా డాక్టర్స్ విభాగం కమిటీ అధ్యక్షులుగా కుప్పం మున్సిపల్ చైర్మన్, ప్రియా నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ సుధీర్‌ను నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు జిల్లాకు సంబంధించి 13 మందితో డాక్టర్స్ విభాగాన్ని ఏర్పాటు చేయగా అందులో అధ్యక్షులుగా డాక్టర్ సుధీర్‌తో పాటు కుప్పం ప్రాంతానికి చెందిన మరో ఇద్దరికి అవకాశం కల్పించారు. జనరల్ సెక్రెటరీగా విజయ రామ్మో హన్, సెక్రెటరీగా రాజ్ కుమార్‌లకు స్థానం కల్పించారు.

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులు తీసుకొన్నా డాక్టర్ సుధీర్



కుప్పం,మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ చిత్తూరు జిల్లా డాక్టర్ల విభావ కమిటీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సందర్భంగా చిత్తూరు జిల్లా రాష్ట్ర విద్యుత్ సైన్స్ అండ్ టెక్నాలజీ అటవీ పర్యావరణ శాఖ భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతుల మీదగా కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ఆశీస్సులు తీసుకొన్నారు.

## యువతరంకు భారత సేవా రత్న పురస్కారం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి స్వచ్ఛంద సంస్థకు భారత సేవా రత్న పురస్కారం లభించింది. ఈ మేరకు విశాఖపట్నంలో ఆదివారం సంస్థ సభ్యులు పురస్కారం అందుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన యువకులు యువతరం సేవా సమితి పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. విశాఖపట్నంకు చెందిన తాసుబెల్లి ఫౌండేషన్ 25 వార్షికోత్సవ సందర్భంగా నిర్వాహకులు శంకర్ నాయుడు పలువురికి పురస్కారం అందజేశారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి సభ్యులు విశాఖపట్నం చేరుకుని పుష్కరం స్వీకరించారు. యువతరం సేవా సమితి సభ్యులకు పలువురు ఘనంగా అభినందనలు తెలిపారు.



యువతరం సేవా సంస్థలకు పురస్కారం

# శారదపీఠం అక్రమ నిర్మాణాలు నిలపాలి

## : ఆప్ జిల్లా అధ్యక్షులు నగేష్ డిమాండ్



**తిరుపతి ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్ :** తిరుమలలో విశాఖ శారదాపీఠం చేపట్టిన సెవెన్ స్టార్ బిల్డింగ్ అక్రమ నిర్మాణాలు శాశ్వతంగా నిలిపివేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నరేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తిరుమలలో చేపడుతున్న శారద పీఠం నిర్మాణాలను ఆపాలని, తిరుమల తిరుపతి దేవస్థానం నియమ నిబంధనలను తుంగలో తొక్కి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. హిందువులకు ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వర స్వామి వెలసిన వైకుంఠం తిరుమల టీటీడీగా ఏర్పడి 1933 వ సంవత్సరం నుండి ఇంతవరకు హైకోర్టు అడ్వకేట్ కమీషనర్ ను తిరుమలకు పంపడం ప్రప్రథమం కావడం బాధాకరమన్నారు. సనాతన ధర్మలను హిందూ సంప్రదాయాలను కాపాడుతూ భగవంతుడి దర్శనానికి వచ్చే భక్తులకు సేవలందించాల్సిన కొన్ని పీఠాలు స్వామీజీలు టీటీడీ నియమ నిబంధనలను పాటించకుండా వారికిష్టం వచ్చినట్టు ప్రభుత్వం సహాయంతో రాజకీయ పలుకుబడి ఉపయోగించుకొని టీటీడీ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టానుసారంగా వ్యవహరించడం వలన వ్యాజ్యాలు రావడం బాధాకరమన్నారు. డబ్బే ప్రధానంగా సెవెన్ స్టార్ బిల్డి%శీ%గ్స్ సెల్లార్ నుండి కట్టి ప్రయివేట్ వ్యక్తులచె వ్యాపారం చేయిస్తు విరుద్ధంగా కోట్లరూపాయలు డొనేషన్స్ వసూలు చేస్తూ సంపాదనకోసం టీటీడీ వ్యవస్థనే అక్కడి ఉద్యోగస్థులు తప్పుదోవ పట్టించి కట్టడాలు నిర్మించారు. ఈరోజు తిరుమలలో ఏ పని జరగాలన్న, వస్తువులు తిరుమలకు చేరాలంటే విజిలన్స్ పంచాయతీ, హెల్త్, పర్మిషన్లు కావాలి, అయితే మరి ఈ స్వామీజీ కట్టే కట్టడాలకు సిమెంట్, ఐరన్ ఇసుక మిగతా వస్తువులు ఎలా వెళ్లాయి అని ప్రశ్నించారు. ఇంతమంది కళ్లుగప్పి ఈ పీఠం వారు నిర్మించడం తప్పు కాదంటారా.? వీరికి కొంతమంది అధికారులు జరిమానా విధించి కోర్టులో వాదించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అయితే తిరుమలలో ఎవరైనా తప్పు చేస్తే, దానికి టీటీడీ అధికారులు వేసే జరిమానా కట్టించుకొని ఏమైనా చెయ్యచ్చాలని అడిగారు. దీనికి టీటీడీ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.టీటీడీ ధర్మకర్తలమండలి, టీటీడీ వ్యవస్థ, ప్రభుత్వం, టీటీడీ అర్చక మండలి సనాతన ధర్మాలను తిరుమల పవిత్రతను కాపాడుకోకపోతే ఇలాంటి స్వామీజీలు తిరుమలలో ఇంక ఎన్నో తప్పిదాలు చేశారో శ్రీవారికి తెలియాలన్నారు. ఇలాంటి స్వామీజీల వలన హిందూ వ్యవస్థకే చెడ్డ పేరు, హైందవ సిద్ధాంతాలను సనాతన ధర్మలను వీరు చేసే కార్యక్రమాలు భక్తులకు ఆదర్శంగా వుండాలన్నారు. తిరుమలలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు తక్షణమే నిర్మాణాలను తొలగించి కాపాడాలని టీటీడీని కోరారు. అలజరగని పక్షంలో తిరుమలలో ఫిబ్రవరి 2 నుంచి జరిగే స్వామీజి కార్యక్రమాలకు వెళ్లే విశాఖ శారదా పీఠం స్వామీజీకి భక్తులతో కలసి నిరసన చేస్తామని హెచ్చరించారు. ఈ అక్రమ కట్టడాలపై హైకోర్టు నియమించినకమిషనర్ స్థానిక శ్రీవారి భక్తులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలిపి నిష్పక్షపాతంగా విచారణ జరిపి తక్షణమే ఆ భవణాల నిర్మాణాలను శాశ్వతంగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అసెంబ్లీ ఇన్చార్జ్ బొంతల రాజేష్ రాయల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటా చలపతి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోడినాక, చందు, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు కందనూరు జగదీష్, పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తరలి వెళ్లిన జన ప్రభంజనం




**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం జిల్లా ఉపాధ్యక్షులు పూతలపట్టు ప్రభాకర్ ఆధ్వర్యంలో వందలాదిమంది ఐదు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి ఆదివారం స్వచ్ఛందంగా బస్సుల్లో టాక్సీల్లో కార్లలో రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ప్రజలంతా ఇందిరమ్మ లాగా వైయస్ రాజశేఖర్ రెడ్డి లాగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావాలని వైయస్ రాజశేఖర్ రెడ్డి ముద్దుబిడ్డ వైయస్ షర్మిలమ్మ ప్రజలను కొనియాడారు.ఆంధ్ర రాష్ట్రంలో జనసేనతో సైకిల్ పార్టీ ,ఫ్యాన్ పార్టీ, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని షర్మిలమ్మ తెలియజేశారు. ఈ ప్రభంజనంతో కాంగ్రెస్ 2024 వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చి ప్రత్యేక హోదా వైజాగ్ స్టీల్ ప్లాంటేషన్ పోలవరం దుగరాజపట్టంగానే వస్తాయని, అదే విధంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు న్యాయం, ఉపాధ్యాయులకు, మున్సిపల్ కార్మికులకు, అంగన్వాడీ కార్యకర్తలకు, న్యాయం జరగాలన్న ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్‌లో నిధులు తిరిగి రావాలన్న ఇది షర్మిలమ్మ తోనే సాధ్యమని ఇందిరమ్మ రాజ్యమే శ్రీరామరక్షని ఇంటింటి సౌభాగ్యం అని తెలియజేస్తున్నారు. యాదమరి సీనియర్ నాయకులు వెంకటేష్, ఐరాల మండలం నుండి నాగరాజు నాయుడు, బంగారుపాలెం నుండి జయచంద్ర, పూతలపట్టు నుండి విక్టోరియా, తవణంపల్లి నరసింహ యాదవ్, రాణి యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం నుండి వందలాదిమంది బస్సులు, టాక్సీలు, కార్లు పెట్టుకొని ఆదివారం తిరుపతిలో జరిగిన వైయస్ షర్మిలమ్మ సమావేశంలో పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గుడుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలో శెట్టిపల్లి గ్రామంలో జెడ్పి ఉన్నత పాఠశాల ఆవరణంలో 2004 – 2005 బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకుని, చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అప్పటి గురువులు ,పూర్వ ఉపాధ్యాయులు పిటి గుర్రప్ప ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పూర్వ విద్యార్థుల ఆత్మ పలకరింపుతో ప్రాంగణం పులకరించింది.చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు.ఆనాటి అల్లరులను తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు.ఇతర ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు నిర్వహించిన సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా తమకు చదువు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించి, షీల్డులు బహుకరించారు.

## ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం నుండి ఆ ప్రాంత ప్రజలను కాపాడండి



జనసేన పార్టీ ప్రచారం

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మండలం, చిన్న రాచ గన్నేరి గ్రామంలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించిన నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా. బాణసంచా, పూల వర్షంతో జనసైనికులు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను, ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి,అక్రమాలను , దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికలల్లో జనసేన–టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది. గ్రామంలో ప్రధానంగా ఈసీయల్ ఫ్యాక్టరీ కాలుష్యం వల్ల తీవ్ర అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నట్లు, గ్రామంలో పశుసంపద అంతరిస్తుందని , స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువల నిర్మాణం లేదని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన 6 నెలల్లో సమస్యలు పరిష్కరిస్తామని వినుత ప్రజలకి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, జనసైనికులు అశోక్, దిలీప్, మునిబాబు, నాయకులు చెంచుముని, తోట గణేష్, పేట చంద్ర శేఖర్, రవి కుమార్‌రెడ్డి, పేట చిరంజీవి, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత, సురేష్, రాజేష్, గురవయ్య, జ్యోతి రామ్, హేమంత్ గౌడ్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో  వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



బిజెపి కార్యక్రమంలో కోలా ఆనంద్

## బిజెపి నేత కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్**:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం పీవీ రోడ్డు సచివాలయంలో ఆదివారం బాబా అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాల నందు నరేంద్రమోదీ గ్యారంటీ బస్ వికసిత్ భారత్ సంకల్ప  యాత్ర సభను మున్సిపాలిటీ కమిషనర్  రమేష్ బాబు అధ్యక్షతన లబ్ధిదారులతో కలసి సభను ఘనంగా నిర్వహించారు.ఈ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాటాడుతూ పేదలు, రైతులు, మహిళలు, యువత సాధికారత పొందితే ఈ యొక్క మునిసిపాలిటీ శక్తివంతమైన ప్రాంతంగా ఎదుగుతుంది. ఆ విధంగా అన్ని ప్రాంతాలు వృద్ధి చెందితే భారత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి, ప్రపంచంలో అతిపెద్ద దేశంగా నెంబరు వన్ భారతదేశంగా నిర్మితమవుతుంది. ఆ సంకల్పమే నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర అని ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ తెలిపారు. కేంద్ర నరేంద్రమోదీ ప్రజా సంక్షేమ పథకాల్లో అర్హులైన లబ్ధిదారులెవరూ స్కీము నుంచి బయటకు రాకుండా చూడడమే వికసిత్ సంకల్ప యాత్ర ప్రధాన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ప్రధాన మంత్రి ఒక మిషన్ మోడ్ లో లబ్ధిదారులను కవర్ చేయడంలో హేతుబద్ధతపై దృష్టిని నరేంద్రమోదీ పెట్టారని లబ్ధిదారులకు కోలా ఆనంద్ వివరించారు. గత ప్రభుత్వాలు పేదలను, మహిళలను, యువతను, రైతులను, ప్రజల ఆరోగ్యం గురించిన విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అందుకే దేశ నలుమూలల్లో అట్టడుగు స్థాయిలో ఉన్న పేదలను ఉన్నత స్థాయికి చేర్చి అభివృద్ధి చెందిన ఆరోగ్యవంతమైన భారత్ దేశాన్ని 2047సంవత్సరానికి ప్రపంచ అగ్రగామి దేశంగా భారత్ ను తయారు చేయడమే నరేంద్రమోదీ  దృఢసంకల్పమని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమిషనర్ రమేష్ బాబు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు ఎస్వీ రమణ, జిల్లా అధికార ప్రతినిధి అమ్మపాలెం రమణా రెడ్డి, సీనియర్ నాయకులు సొట్ట సుకుమార్, జీవి అమర్నాథ్, ఇమ్మిడిశెట్టి మోహన్, పగడాల ప్రతాప్, పుణ్యం ఢిల్లీ కుమార్, కోనేటి అయ్యప్ప, తిరువీధుల రాజా నరసింహ, సజ్జ హరి, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వీధి దీపాలు ఏర్పాటు చేసి మనుషుల ప్రాణాలు కాపాడండి



కుప్పం, మేజర్ న్యూస్: మున్సిపాలిటీ పరిధిలోని డీకే పల్లి సర్కిల్ నుండి మోడల్ కాలనీ వరకు వీధి దీపాలు ఏర్పాటు చేసి మనుషుల ప్రాణాలను కాపాడాలని ఎమ్మార్పీఎస్ నేత మురుగేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మార్గంలో విధి దీపాలు లేకపోవడంతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతోందని శనివారం రాత్రి సైతం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడిన విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి విధి దీపాలు ఏర్పాటు చేయాలంటూ వారు డిమాండ్ చేశారు.

# పి.యన్.యన్  హైపర్ మార్ట్ ను ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**వి.కోట మేజర్ న్యూస్ ...** వి.కోట పట్టణ నడిబొడ్డున జడ్పీ అతిథి గృహం ఎదురుగా నిర్మితమైన పి ఎన్ ఎన్ హైపర్ మార్ట్ ను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రారంభించారు. మండల పరిధిలో అన్ని రకాల గృహ సంబంధిత వస్తువులు, నాణ్యమైన నిత్యావసర వస్తువులతో పాటు అన్నిరకాల వస్తువులు లభ్యమవుతాయని ప్రొపెయిటర్ పి ఎన్ నాగ రాజు తెలిపారు. పట్టణ ప్రాంతమే కాకుండా మండల పరిధిలోని అందరికీ అత్యవసరమయ్యే వస్తువుల కొరకు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.వెంకటే గౌడ ,బాలగురునాథ్, ఎంపిపి యువరాజ్, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, వైకాపా కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి

## జయహో బీసీ ఆత్మీయ సభలో బీసీ సంఘాలను నాయకులు డిమాండ్



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్...** దశాబ్దాలుగా బీసీలు రాజకీయ ప్రాధాన్యం లేక అల్ప సంఖ్యాకుల సామాజిక వర్గానికి చెందిన వారే రాజ్యాధికారం అనుభవిస్తూ పెత్తనం చెలాయిస్తున్నారని, బీసీల భావితరాల కోసం జనాభా దామాషాలో అత్యధికమైన తమకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలని బీసీ సాధికార సమితి నాయకులు జగన్నాథం డిమాండ్ చేశారు. ఆదివారం ఓ ప్రైవేటు హోటల్లో జయహో బిసి పేరుతో నిర్వహించిన సభలో తిరుపతిలోని బీసీ సామాజిక వర్గానికి చెందిన 29 కులాలకు చెందిన వారు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు. సభాధ్య క్షులుగా ఆనంద్ యాదవ్ వ్యవహరించారు. ఈ సంద ర్భంగా జగన్నాథం మాట్లా డుతూ తిరుపతిలో 18 శా తం ఉన్న వారే రాజకీయ ంగా ఎదుగుతున్నారని, 60 శాతం ఉన్న బీసీలు అ ట్టడుగున ఉండిపోయి కే వలం ఓటర్లుగానే పరి గణించడం జరుగుతుందన్నారు. ఇకపై ఈ విధానానికి స్వస్తి పలు కుతూ బీసీలకు రాజకీయ ప్రాధాన్య పదవులు ఇచ్చేలా ఒత్తిడి తీసుకురానున్నామన్నారు. సమాజంలో బీసీల సేవలు అనివా ర్యమని, అలా అని బీసీలను చిన్నచూపు చూ స్తూ అణిచివేత ధోరణికి గు రి చేయడం సమంజసం కాద న్నారు. ఇలానే పరిస్థితి కొనసాగితే రాబోయే రో జుల్లో వెనుకబడిన తరగతుల పిల్లలకు భవి ష్యత్తు ఉండదనే భయాందోళనతో తిరుపతిలోని బీసీలను ఐక్యం చేస్తూ శాసనసభకు బీసీల పేరును ఖరారు చేయాలని అన్నారు. దాదాపు 300 కు పైగా హాజరైన బీసీలు తమ గలాన్ని వినిపిస్తూ ఐక్యత ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాలకు దంపూరి భాస్కర్ యాదవ్, బి.కృష్ణ యాదవ్, నైనారు మహేష్ యాదవ్, చెంబుకూరు రాజయ్య, చేజర్ల మనోహర్ ఆచారి, కృష్ణ యాదవ్, శ్రీరాములు, కరాటే చంద్ర, విజయలక్ష్మి, సుబ్బు యాదవ్, ఆముదాల తులసీదాస్, బాలయ్య, వెంకటాచలం తిరుపతిలోని అన్ని బిసి సంఘాల ప్రతినిధులు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సెర్ప్ హెచ్ ఆర్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని డిప్యూటీ సీఎం కు వినతి..

**పెనుమూరు.. మేజర్ న్యూస్...**రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ లో పనిచేస్తున్న హెచ్ ఆర్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు చొరవ చూపాలని ,సమస్యలను సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని జిల్లా వెలుగు ఉద్యోగుల అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పేట హరి కృష్ణ రెడ్డి డిప్యూటీ సిఎం కు సిబ్బంది తో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఆదివారం పెనుమూరులో నాలుగో విడత ఆసరా కార్యక్రమానికి హాజరైన హెచ్ ఆర్ ఉద్యోగుల న్యాయమైన సమస్యల డిప్యూటీ సీఎం సానుకూలం గా స్పందిస్తూ వెలుగు ఉద్యోగుల సమస్యలను కేబినెట్ లో మాట్లాడుతానని అన్నారు. ఈ కార్యక్రమం లో సి సి లు యుగంధర్,మురళి, రోజా,మోహన్,వెలుగు మహిళా సమాఖ్య సిబ్బంది ,సభ్యులు పాల్గొన్నారు

